545

సంపుటము - IX
నెం. 3

12 సెప్టెంబరు, 1995,
మంగళవారము,
(శక సం. 1917,
భాద్రం - 21).

21 OCT 1995

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపములు

## అధికార నివేదిక

## విషయ సూచిక

పేజీ. నెం.

| | | |
|---|---|---|
| 1. | సభా కార్యక్రమము. | 39 |
| 2. | సభా సమక్షములో పెట్టిన పత్రము. | 47 |
| 3. | సంతాప ప్రతిపాదనలు : (1) ఆంధ్రప్రదేశ్ శాసనసభ సభ్యులు శ్రీ ఉండ్రు కృష్ణారావు మృతిపట్ల సంతాపము (2) ఆంధ్రప్రదేశ్ శాసనసభ సభ్యులు శ్రీ ఎం. సత్యనారాయణ మృతిపట్ల సంతాపము. | 48 |

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ముద్రణాలయ కమీషనరుగారిచే శాసనసభ ముద్రణాలయము, హైదరాబాదునందు ముద్రించబడినది.
1995.

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ

## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీ యనమల రామకృష్ణుడు |
| ఉప సభాపతి | : | శ్రీ మహమ్మద్ ఫరూక్ |
| అధ్యక్షుల నేర్పు పట్టిక | : | శ్రీ బి. గోపాలకృష్ణారెడ్డి |
| | | శ్రీ ఎం. రాజయ్య |
| | | శ్రీమతి వై. సీతాదేవి |
| | | శ్రీ జి. అప్పల సూర్యనారాయణ |
| | | శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్ |
| | | శ్రీ డి. రాజగోపాల్ |
| ప్రత్యేక కార్యదర్శి | : | శ్రీ సి. వెంకటేషన్ |
| కార్యదర్శి | : | శ్రీ ఎ.వి.జి. కృష్ణమూర్తి |
| సంయుక్త కార్యదర్శులు | : | శ్రీ ఎ.డి. భాస్కరరెడ్డి |
| | | శ్రీ ఎన్. కైలాస్ |
| ఆఫీసర్ ఆన్ స్పెషల్ డ్యూటీ | : | శ్రీ డి. సుబ్రహ్మణ్యం |
| ఉప కార్యదర్శులు | : | శ్రీ టి. సుబ్బారావు |
| | | శ్రీ ఎస్.డి. కమలాకర్ |
| | | శ్రీ బి.వి. శర్మ |
| | | శ్రీ ఎమ్.హెచ్. కేశవరావు |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ కె. తుల్జానందసింగ్ |
| | | శ్రీ అహమద్ అతావుల్లా |
| | | శ్రీమతి టి. అంజనీబాయి |
| | | శ్రీ టి.వి. సత్యనారాయణ |
| | | శ్రీ కె.వి. డేవిడ్ జ్ఞానకన్ |
| | | శ్రీ ఎన్. సువర్ణరాజు |
| | | శ్రీ ఖాజామెయినుద్దీన్ |
| | | శ్రీ ఆర్. భాస్కరన్ |
| | | శ్రీ లైకూర్ రెహమాన్ అన్సారి |
| | | శ్రీ ఆర్. అంజయ్య |
| చీఫ్ రిపోర్టర్ | | శ్రీ పి. కాశిరాజు |

## ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు

### అధికార నివేదిక

(పదవ శాసనసభ)

(నాలుగవ సమావేశము : మూడవ రోజు)

మంగళవారము, 12 సెప్టెంబరు, 1995.

(సభ ఉదయం 10.00 గంటలకు సమావేశమైనది)

(సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు)

### సభా కార్యక్రమము

Sri Mohd. Amanullah Khan (Chandrayanagutta):- Speaker Sir, I was kept in police custody. Yesterday night my house was raided. What is this, Sir?

Mr. Speaker:- The B.A.C. has decided to take up the condolence motions today.

Sri Ch. Vidyasagar Rao (Metpalli):- My suggestion is....

(Interruptions)

Mr. Speaker:- Tomorrow the subject is coming before the House and you can participate in the discussion, otherwise you can come in another form which I will allow.

Sri Ch. Vidyasagar Rao:- Speaker Sir, where is Sri Bal Reddy? It is the duty of the Government to inform you if he is arrested and kept under detention. Wher is he?

Sri Mohd. Amanullah Khan:- We are also kept in jail.

(At this juncture Sri P. Janardhan Reddy, Sri Ch. Vidyasagar Rao, Sri Mohd. Amanullah Khan, Sri Mumtaz Khan and Sri Asaduddin Owaisi rose from their respective seats)

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి (ఖైరతాబాద్):- హైదరాబాద్‌లో మత కలహాలవల్ల చాలా మంది అమాయకులు చనిపోవడం జరిగింది. కత్తిపోట్ల సంఘటనల వల్ల కూడా ప్రజలు ప్రాణాలు కోల్పోతున్నారు. ఈ ఇష్యూపై చర్చకు అనుమతి ఇవ్వండి.

---

*An asterisk before the name indicates confirmation by the Member.

Mr. Speaker:- Please tomorrow we will take up law and order issue.

(Sri Mohd. Amanullah Khan shouted "no discussion at all, no business at all")

Mr. Speaker:- I have to take up the condolence motions. Please cooperate with the Chair. Tomorrow, the law and order issue is coming up before the House.

(Interruptions)

Before condolence motion is taken up, it does not look nice.

Sri Asaduddin Owaisi (Charminar):- Sir, you have agreed to have Vote of Confidence before the Condolence Motion is taken up. But you have agreed in principle....

Mr. Speaker:- B.A.C. has decided that today only Condolence Motions will take place. With regard Sri Bal Reddy, just now I have received information.

(Interruptions)

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- అధ్యక్షా, పాతపట్నంలో ప్రజలు భయభ్రాంతుల్లై ఉన్నారు. మతపరమైన కలహాలకు అమాయక ప్రజలు బలౌతున్నారు.

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్:- రేపు శాసనసభలో లా అండ్ ఆర్డర్ ఇష్యూ చర్చకు వస్తుంది. దానిపై మాట్లాడండి. లేకపోతే, మీరు ఏమైనా నోటీస్ ఇస్తే నేను రేపు పరిశీలిస్తాను. కండోలెన్స్ మోషన్ పై ఇప్పుడు మాట్లాడండి.

(Interruptions)

(Sri Mohd. Amanullah Khan shouted "no discussion will be allowed")

Before condolence motion it does not look nice to take up any other issue. Regarding Sri Bal Reddy, I have received information. Now, let us take up condolence motion.

(Interruptions)

(At this stage Sri B. Bal Reddy entered the House)

You give a notice. Tomorrow law and order issue is coming before the House and you can discuss on the subject.

(Interruptions)

— —

If you give a notice witn regard to incidents taken place in the twin cities, I assure you that I will take it up tomorrow.

Sri Mohd. Amanullah Khan:- Yesterday, police have raided my house and tortured my wife, and my wife....

Mr. Speaker:- Today you give a notice and tomrrow you can raise the issue. The entire House has decided to take up condolence motions today.

Sri Asaduddin Owaisi:- In the beginning we have decided to have Vote of Confidence before the Condolence Motion is taken up. Even today we can discuss....

Mr. Speaker:- The B.A.C. met and decided that today we will take up only Condolence Motions. So if you come in another form, we will certainly take up and discuss it tomorrow. Please let us take up Condolence Motions. I request you to cooperate with the Chair. Tomorrow, you can raise the issue and I will definitely allow you tomorrow. Please take your seats.

(At this stage Sri Mohd. Amanullah Khan went to the podium demanding an opportunity to speak)

If you want to discuss on the incidents that have taken place in the twin cities, you give me a notice. So far I have not received any notice. I will find out and if notice is there I will take up the issue tomorrow itself. Please resume your seat.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- అమాయక ప్రజలు చనిపోతున్నారు. కత్తిపోటు సంఘటన లలో చాలామంది అమాయకులు ప్రాణాలు కోల్పోతున్నారు. ఆ ఇష్యూ తీసుకోండి.

మిస్టర్ స్పీకర్:- ఆ ఇష్యూ గురించి మీరు నోటీస్ ఇవ్వండి. నేను అడ్మిట్ చేస్తాను. Tomorrow, law and order issue is coming before the House and you can raise the issue. If you want further, you can give a notice which also can be admitted and can be taken up tomorrow.

Sri Asaduddin Owaisi:- Police have booked cases under section 121 of I.P.C. i.e., waging war against India. How is that possible?

Mr. Speaker:- Tomorrow, I will permit everybody and you can raise the issue. Today, I cannot allow.

Sri Mohd. Amanullah Khan:- Yesterday, police have raided my house. My wife suffered a Heart-Attack.

Mr. Speaker:- Tomorrow, you can raise the issue and then the Government will reply. Now, condolence motions will be taken up as per B.A.C. decision.

Sri Asaduddin Owaisi:- Police have booked cases under sections 302, and 121 of I.P.C. What is that? It is the police people who should be booked under 302.

Mr. Speaker:- I request you to take your seats. Please cooperate with the Chair. I am giving you two options. If you want to discuss under law and order problem, I can bring it before the House. If you want to discuss separately give a notice I will bring the issue before the House tomorrow.

(Interruptions)

O.K. give me a notice and I will take it up separately.

(Interruptions)

Today we have to take up condolence motions and let us express our condolence to the deceased Members. Today I cannot permit you. Now, I request the Chief Minister to place the Papers on the Table.

(Interruptions)

(Sri Mohd. Amanullah Khan shouted "You are my gaurdian")

Yes, I will protect your rights. But today we will take up condolence motions. I will take up all issues tomorrow and you can express your views.

Sri Mohd. Amanullah Khan:- Police have raided my house yesterday night.

Mr. Speaker:- For that they have to reply tomorrow. You give a notice and you can discuss it tomorrow. I request you take your seat.

Sri Asaduddin Owaisi:- Let the Government give a statement. It is an important issue. Innocent people are being tortured in the police stations. The Government is saying that....

(Interruptions)

Mr. Speaker:- Tomorrow, I will definitely take up that issue. Please cooperate with the Chair. Regarding this issue one Member has given a notice. Tomorrow I will permit you. Today, only condolence motions will be taken up.

(Interruptions)

The Chief Minister is on his legs. Let him speak. I request you to take your seats. You can raise it afterwards.

(Interruptions)

Please Rama Swamy Garu take your seat. Chief Minister is on his legs.

(Interruptions)

శ్రీ బద్దం బాల్‌రెడ్డి (కార్వాన్):- మాకు దయచేసి అవకాశం ఇవ్వండి. మేము దొంగలం కాము, రౌడీలం కాము, ఎందుకు మమ్ములను అరెస్టు చేశారు?

(అంతరాయం)

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- అక్కడ చనిపోతున్న జనం గురించి ఏమి చేస్తున్నారో చెప్ప మనండి?

Mr. Speaker:- Please let the Chief Minister speak. Please take your seats. He is on his legs. He wants to say something.

Sri Asaduddin Owaisi:- We are ready to cooperate with the Government. The police are responsible for all these things.

శ్రీ ఎం. కోదండరెడ్డి (ముషీరాబాద్):- ఇక్కడ అరెస్టు అనేది ముఖ్యం కాదు. కొందరి ప్రాణాలు పోయాయి. ఆస్తి నష్టం జరిగింది....

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:- దౌర్జన్యాలకు ఎవరు కారకులో చెప్పమనండి. మేమంతా శాంతపరుస్తున్నాము. మేము ఎప్పుడూ అల్లకల్లోలం సృష్టించలేదు. ఎవరు అల్లకల్లోలాలు సృష్టించారో వారిని అనమనండి....

(అంతరాయం)

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- అధ్యక్షా, నేను చెబుతూ ఉంటే సభ్యులకు వినడానికి ఓపిక లేకపోతే నేను ఏమీ చేయలేను.

(అంతరాయం)

నేను తమద్వారా సభ్యులకు విజ్ఞప్తి చేస్తున్నాను. ఇటీవల ఒక రోజు మనమంతా కమ్యునల్ టెన్షన్ చూడడం జరిగింది. దానిని ఏ విధంగా కంట్రోల్ చేయాలనేదానికి

ప్రభుత్వం ఆలోచన చేయడం జరిగింది. లా అండ్ ఆర్డర్‌కి సంబంధించి ప్రభుత్వం ఇంటర్ ఫియర్ కాకపోతే, హైదరాబాదులో కమ్యునల్ వయొలెన్స్ కంట్రోల్ చేయలేమని ఎటువంటి తీవ్రమయిన పరిస్థితులను ఎదుర్కోవలసి ఉంటుందనే ఉద్దేశ్యంతో ఈ చర్యలు తీసుకోవడం జరిగింది. వీరి అందరితోనూ మాట్లాడతాము. ఎవరికయినా ఇన్‌జస్టిస్ జరిగినట్లయితే తప్పకుండా ఆ విషయాలు ఆలోచిస్తాము. ఈ సభలో కొంత ప్రశాంతత లేకపోవడానికి కారణం కొంతమందికి ఎమోషన్స్, బాధలు ఉండడమే. ఇప్పుడు కావలసినది ఆ బాధలు కాదు. దయచేసి వారిని పరిస్థితులను అర్థం చేసుకోమనండి. హైదరాబాదు నగరంలో ప్రశాంతత తీసుకురావాలి. అభివృద్ధి కార్యక్రమాల్లో ముందుకు సాగాలి. దయచేసి అందరూ సహకరించి సాధారణ పరిస్థితులను తీసుకురావాలని ప్రార్థిస్తున్నాను. తరువాత మనం అందరం కలిసి ఏ విధంగా చేయాలో చూద్దాము.

(అంతరాయం)

ఎక్కడయినా, ఎవరిమీదయినా పోలీసులు ఎక్సెస్‌గా బిహేవ్‌చేసి ఉంటే అది కూడా వారిని చెప్పమనండి. ఆ విషయాలన్నింటిని ఆలోచిస్తామని తెలియజేస్తున్నాను. సభలోని సభ్యులకు మరొక్కసారి విజ్ఞప్తి చేస్తున్నాను. దయచేసి అందరం సహకరించి హైదరాబాద్‌లో మత సామరస్యాన్ని కాపాడదాము. సాధారణ పరిస్థితులను తీసుకువద్దాము. దీని తరువాత హైదరాబాద్ అభివృద్ధికి కార్యక్రమాలను ఎన్నయినా చేసుకోవచ్చునని తెలియజేస్తూ, ఏ మాత్రం ఎమోషన్సుకు తావు లేకుండా కో-ఆపరేట్ చేయాలని కోరుకుంటున్నాను.

(అంతరాయం)

(శ్రీ అసదుద్దీన్ ఒవైసీ, మహమ్మద్ అమానుల్లాఖాన్, శ్రీ బద్దం బాల్‌రెడ్డి, శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి తమ తమ సీట్లలో నిలబడి మాట్లాడసాగారు)

మిస్టర్ స్పీకర్:- టుమారో ఇవిల్ టేకప్ దిస్ ఇష్యూ.

(అంతరాయం)

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు (సిరిసిల్లా):- అధ్యక్షా, గౌరవ సభ్యులు లేవనెత్తినవాదన వారి అభిప్రాయాలు మాకు అర్థమయినమేరకు, ముఖ్యమంత్రిగారి సమాధానంతో కొంత స్పష్టమయినప్పటికీ రెండు విషయాలు ఉన్నాయి. మతకలహాలనేది శాంతిభద్రతలకు సంబంధించినది. తప్పకుండా మనము చర్చించాలి. గౌరవ సభ్యులయొక్క హక్కులకు భంగము, వ్యక్తిగత జీవితాలకు ప్రమాదాలు ఉన్నట్లయితే ప్రత్యేక శ్రద్ధతో, తమరి రక్షణలో వారికి ఏర్పాట్లు జరగాలి. ఒకవేళ దానిలో ఏమయినా లోపము జరిగినట్లయితే గౌరవ ముఖ్యమంత్రిగారు చెప్పినట్లు సాధారణ పరిస్థితుల్లో ప్రభుత్వానికి జోక్యం అవసరం లేదు. పోలీసులు, లా అండ్ ఆర్డర్ ఉంది. ఏమయినప్పటికీ సభలో గౌరవసభ్యులు మనవిచేసినందుకు, తమరి ఆధ్వర్యంలో సంబంధించిన పోలీసు అధికారులను పిలిపించి, గౌరవ శాసన

సభ్యులకు అక్రమంగా, అన్యాయంగా ఎలాంటి ఇబ్బంది కలుగకుండా చేసే ఏర్పాట్లు తమరు చేయాలని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను తరువాత హైదరాబాదు పట్టణంలో ఉండే దురదృష్టకర పరిస్థితుల గురించి తప్పకుండా మనం చర్చిద్దాము, తప్పకుండా మన సభయొక్క అభిప్రాయాలు తెలియచేద్దాము

10 20 ఉ. శ్రీ మహమ్మద్ అమానుల్లాఖాన్.- అధ్యక్షా, లాస్టు వన్ మంత్‌నుంచి ఈ గొడవలు జరుగుతున్నాయి. దాదాపు నల రోజులనుంచి అరెస్టు చేస్తున్నారు. ఇది ఇప్పటి గొడవ కాదు. నా నియోజకవర్గం మొగల్‌పురాలోని మసీదులో షార్ట్ సర్క్యూట్ ఏదో జరిగి మొదలైన గొడవలలో ఈ అరెస్టులు చేయడం మొదలు పెట్టారు అప్పుడు జరిగిన దానిపై ఎటువంటి చర్యలూ తీసుకోవడం జరుగలేదు ఇది ఒక్క నా నియోజకవర్గానికి చెందినదే కాదు, యాకుత్‌పుర, చాంద్రాయణగుట్ట ఎం.బి.టి. పార్టీకి చెందిన నియోజకవర్గాల అభ్యర్థులను యిందులో ఇన్వాల్వ్ చేస్తున్నారు. మా దగ్గర 80 శాతం ముస్లిములు వున్నారు. 20 శాతం హిందువులు వున్నారు అక్కడ జరిగిన ఏవో గొడవలలో నన్ను యిరికించి ఆగస్టు 18 న నన్ను అరెస్టు చేశారు:

Mr. Speaker:- We' will take up the issue tomorrow. Not toay.

శ్రీ మహమ్మద్ అమానుల్లాఖాన్:- అధ్యక్షా, మీరు నా గార్డియన్, నన్ను రక్షించవలసిన బాధ్యత మీకు వుంది మీరు మా వద్దకు వచ్చి జరిగినవన్నీ తెలుసుకొని నా హక్కులకు భంగం కలుగకుండా చూడాల్సి వుంది. అధ్యక్షా....

Mr. Speaker:- You can discuss in detail tomorrow. I will permit you.

శ్రీ మహమ్మద్ అమానుల్లాఖాన్:- అధ్యక్షా, ఈ నెల 8వ తారీఖున గణేశ్ నిమజ్జన రోజు సాయంత్రం నన్ను రిలీజ్ చేశారు....

(అంతరాయం)

Mr. Speaker:- This is not the time. I have to take up the Condolence Motion.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి (నకిరేకల్):- అధ్యక్షా, ఇదేమి సాంప్రదాయం?

(అంతరాయం)

శ్రీ మహమ్మద్ అమానుల్లాఖాన్:- అధ్యక్షా, 9 న ముఖ్యమంత్రిగారి ఛాంబర్‌లో యాంటీ ఎలిమెంట్స్ గూర్చి, ఇతర విషయాల గూర్చి మాట్లాడడం జరిగింది. అప్పుడు

శ్రీ బద్దం బాల్‌రెడ్డి, మినిస్టర్లు అందరూ వున్నారు. ఇవి హిందూ, ముస్లింల ప్రమేయం లేకుండా జరిగాయని తేలింది. అయితే దాని తరువాత నన్ను అరెస్టు చేశారు. అధ్యక్షా...

(అంతరాయం)

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- అధ్యక్షా, మాకు మైకు యివ్వండి. ఈ పక్షపాత వైఖరి మంచిది కాదు.

Mr. Speaker:- I will allow you to speak.

శ్రీ మహమ్మద్ అమానుల్లాఖాన్:- అధ్యక్షా, నన్ను ఎందుకు అరెస్టు చేశారు? మా ఇంటికి పోయి దేనితోనూ సంబంధం లేని, ఏమీ తెలియని వారైన నా భార్యను, 16 సంవత్సరాల కొడుకును పట్టుకుని ఆ ఇన్స్‌పెక్టర్ వెంకట్‌రెడ్డి ఏమేమో అడిగారట. అతను నా భార్య చేయిపట్టుకుని మాట్లాడాడట, ఎంత ధైర్యం? ఇలా మీ వారికి జరిగితే ఎలా వుంటుంది? మీరు ఏమి చేస్తారు? వూరుకుంటారా? నా వైఫ్ కూడా చదువుకున్నదే. నా కొడుకు ఒకడు ఇంజనీరు, ఒకడు డాక్టరు. అందరినీ కొట్టి వాళ్ళు పారిపోయారు. ఇది మర్యాదేనా? ఇదేం పద్ధతులు? అధ్యక్షా....

(అంతరాయం)

Mr. Speaker:- Please take your seat Amanullah Khan Garu. What is your suggestion, Janardhan Reddy Garu?

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- అధ్యక్షా, నేను సజెషను యివ్వాలనుకుంటుంటే నాకు అవకాశం యివ్వడం లేదు. మీరు మొదటినుంచీ పక్షపాత వైఖరి అవలంభిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ అంటేనే మా గొంతు నొక్కాలని ప్రయత్నిస్తున్నారు. ఈ పద్ధతికి నేను నా నిరశనను తెలియజేస్తున్నాను. మత కలహాలు, కల్లోలాలలో ఎంతోమంది ప్రజలు బలై పోతున్నారు. ఎం.ఎల్.ఏ.లను అరెస్టు చేస్తున్నారు. ఈ విషయమై తప్పకుండా అసెంబ్లీలో చర్చ జరగాలి. ఏది ఏమైనా ప్రజలు ఈ అల్లకల్లోలాలతో భయభ్రాంతుల పాలౌతున్నారు. ప్రాణాలు కోల్పోతున్నారు. కనుక దీనిమీద మీరు, ముఖ్యమంత్రిగారు తగు చర్య తీసుకోవాలి. అసలు ఈ రాష్ట్రంలో ప్రభుత్వం వుందో లేదో అన్నట్లుగా వుంది. ఈ విషయమై మాకు కూడా అనుమానంగా వుంది.

(అంతరాయం)

Mr. Speaker:- Tomorrow, we will take up the issue.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- అధ్యక్షా, ఎప్పుడైనా సరే నడుస్తున్న శాసనసభలో సభ్యులైన వారు చనిపోతే వారికి సంతాప తీర్మానం అమలుచేయడం సంప్రదాయం. అలాంటి

పద్ధతికి భంగం కలుగకుండా చేయండి. అమానుల్లాఖాన్‌గారు, ఈ విషయమ్పై చేప చర్చించండి. సభా సంప్రదాయాన్ని భంగపరచకండని కోరుతున్నాను.

(అంతరాయం)

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- అధ్యక్షా, సమయాన్ని వృథా చేయకండని రాఘవ రెడ్డిగారు చెప్పిన దానితో నేను ఏకీభవిస్తున్నాను. ముఖ్యమంత్రిగారికి ఒక మనవి అసలు పోలీసులు ముఖ్యమంత్రిగారికి సరైన సమాచారం యివ్వడం లేదు కనుక ముఖ్యమంత్రిగారు తమ ఛాంబర్‌లో సభ వాయిదాపడిన తరువాత పోలీసు అధికారులను పిలిపించి ఈ 302, డెకాయిటీ అంటూ పెట్టిన కేసులను తెలుసుకోవలసిందిగా, పూర్తి వివరాలను పొందవలసిందిగా కోరుతున్నాను. ఈ పోలీసులు అన్యాయంగా సంబంధంలేని వ్యక్తులపై పెట్టిన కేసులను విత్ డ్రా చేసుకునేలా చేయండి. శాంతి భద్రతల పరిరక్షణకు తగు చర్యలు తీసుకోండి. ప్రివెంటివ్ యాక్షన్ లేకుండా ఎం.ఎల్.ఏ.లపై డెకాయిటీ అంటూ, ఇంకొకటంటూ కేసులు పెట్టడాన్ని అరికట్టి, అలా చేసిన అధికారులపై చర్యలు తీసుకునే విధంగా నిర్ణయాలు చేపట్టవలసిందిగా కోరుతున్నాను.

Mr. Speaker:- I have already expressed my opinion. Soon after the House is adjourned, I will sit with all the Members concerned in my Chambers and obtain their opinion and I will do what best I can do.

Sri Asaduddin Owaisi:- Sir, I have talked with the Hon'ble Chief Minister when the trouble started. He has thrown the blame on me and sought my co-operation. I have agreed to extend the same. It is not a matter of Constituency, but it is a matter of police attrocities. Public are being tortured. I, therefore, request you to take up the issue today only.

Mr. Speaker:- Tomorrow I will take up.

Now, the B.A.C. Report is deemed to have been placed on the Table of the House.

## సభా సమక్షములో పెట్టిన పత్రము

A copy of the Report on the decisions of the Business Advisory Committee taken at its meeting held on 7th September, 1995.

శ్రీ ఆర్. దామోదర్‌రెడ్డి (తుంగతుర్తి):- అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు ఇప్పుడు కండోలెన్సు మోషన్ మూవ్ చేస్తున్నారు నిన్న అల్లర్లలో చనిపోయిన వారికి కూడా ఈ సభలో కండోలెన్సు మోషన్ మూవ్ చేయాలని మీద్వారా ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను.

## సంతాప ప్రతిపాదనలు

### (1) ఆంధ్రప్రదేశ్ శాసనసభ సభ్యులు శ్రీ ఉండ్రు కృష్ణారావు మృతిపట్ల సంతాపము

Sri N. Chandrababu Naidu:- I beg to move:

"That House places on record its deep sense of sorrow at the demise of Sri Undru Krishna Rao, Member of the Tenth Legislative Assembly and conveys its deep sense of sympathy to the Members of the bereaved family."

Mr. Speaker:- Motion moved.

10·30 ఉ· శ్రీ ఎన్· చంద్రబాబునాయుడు:- అధ్యక్షా, శ్రీ ఉండ్రు కృష్ణారావుగారు 1983, 1985 లో శాసనసభ్యులుగా ఉన్నారు· 1994 సంవత్సరంలో 10వ శాసనసభకు ఎన్నిక కావడం జరిగింది· ఆయన 27·7·1995 తేదీనాడు మరణించారు· శ్రీ ఉండ్రు కృష్ణా రావుగారు చాలా ఉన్నత విలువలు కలిగిన వ్యక్తి· ఆయన చాలా సింపులుగా కలుపుగోలు తనంగా మాట్లాడుతూ చాలా అభిమానంగా ఉండేవారు· ఆయనతో నాకు 1984 సంవత్సరం నుంచి సంబంధాలు వున్నాయి· 1983 నుంచి పార్టీలో ఉంటూ అనేక సందర్భాలలో ఏ కార్యక్రమం అప్పచెప్పినా చాలా చిత్తశుద్ధిగా పనిచేసినటువంటి వ్యక్తి అని చెప్పి మీకు తెలియచేస్తున్నాను· అతనికి ఒక రోడ్డు ప్రమాదం జరిగింది· 1994 లో ఎం·ఎల్·ఏ·గా ఎన్నికైనప్పటికి సుమారు 4, 5 నెలలు ఆసుపత్రిలోనే ఉన్నారని మీకు తెలియచేస్తున్నాను· అతన్ని ఆసుపత్రిలో చేర్పించినప్పుడే నరాలు దెబ్బతిన్నాయని డాక్టర్లు చెప్పడం జరిగింది· కొద్దిగా కోలుకొంటున్నాడు అనుకొన్నతరువాత ఒక ఆపరేషన్ చేయవలసి వస్తే చేయడం జరిగింది· అతని వయస్సు 50 సంవత్సరాలు· ఆయన కుటుంబ సభ్యులందరిని చూశాను· వారిది పెద్ద కుటుంబము· నేను వెళ్లినప్పుడు వాళ్ళ అందరు కూడా చాలా బాధపడుతూ చెప్పారు· "ప్రతి రోజు ఎక్కడ తిరిగినా రాత్రి ఇంటికి వచ్చి కుటుంబ సభ్యులందరితో కూడా అర్ధగంట, గంట మాట్లాడిన తరువాత నిద్రపోయేవారని వారు చెప్పడం జరిగింది· కుటుంబ సభ్యులతో చాలా సన్నిహిత సంబంధాలు పెట్టుకొంటు నగరం నియోజకవర్గం ప్రజలతో కూడా చాలా సన్నిహిత సంబంధాలు పెట్టుకొన్నారు· 1989 ఎన్నికల్లో ఓడిపోయి నప్పటికి ప్రజలతో ఉంటూ ప్రజాసేవ చేయడం జరిగింది· అలాంటి వ్యక్తి చనిపోవడం పట్ల విచారాన్ని వ్యక్తం చేస్తూ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియచేసుకొంటూ వారి ఆత్మకు శాంతి చేకూరాలని దేవుని ప్రార్థిస్తూ సెలవుతీసుకొంటున్నాను·

శ్రీ పి· జనార్ధన్‌రెడ్డి:- అధ్యక్షా, శ్రీ ఉండ్రు కృష్ణారావుగారు తూర్పు గోదావరి జిల్లాలోని నగరం నియోజకవర్గానికి చెందిన వ్యక్తి· శ్రీ కృష్ణారావుగారు చనిపోయే నాటికి వారి వయస్సు 50 సంవత్సరములు· 1985 సంవత్సరంలో శాసనసభ్యులుగా ఉన్నారు· 1989 సంవత్సరం ఎన్నికల్లో పరాజయం అయినప్పటికి 1994 సంవత్సరంలో జరిగిన ఎన్నికల్లో గెలిచివచ్చారు· కొద్ది రోజులు అసెంబ్లీకి హాజరైన తరువాత వారికి రోడ్డు ప్రమాదం జరిగింది· వైద్య పరీక్షలు చేయించినపుడు అతనికి మెదడులోని కొన్ని నరాలు

దెబ్బతిన్నాయని చెప్పిన తరువాత నిమ్స్ ఆసుపత్రిలో అడ్మిట్ చేయడం జరిగింది. కొద్ది రోజులకు డాక్టర్లు శస్త్ర చికిత్స చేసిన తరువాత మంగళవారం రోజున ఆపరేషన్ జయప్రదంగా చేయడం జరిగింది. అతను బాగానే ఉన్నాడని నమ్మకం, విశ్వాసం వారి కుటుంబ సభ్యులకు కలిగింది. అతను 27.7.95 తేదీ గురువారం తెల్లవారు ఝామున మరణించడం జరిగింది. మేము ప్రతిపక్షంలో ఉన్నప్పటికి పార్టీలతో సంబంధం లేకుండా అందరితోను కలిసిమెలసి మాట్లాడే వ్యక్తి. వారి నియోజకవర్గంలో అట్టడుగు వర్గానికి చెందిన ప్రజలకు సేవ చేసిన వ్యక్తి. అతను పేద కుటుంబానికి చెందిన వ్యక్తి. అటువంటి పేద కుటుంబాలలోని వ్యక్తులు శాసనసభ్యులుగా ఎన్నికై వచ్చి హఠాత్తుగా చనిపోయినప్పుడు వారు ఎన్నో ఇబ్బందులకు గురి అవుతూ ఉంటారు. అటువంటి వారికి ప్రభుత్వం తరపున ఏదైనా ఆర్థిక సహాయం చేస్తే బాగుంటుందని నేను మీద్వారా ముఖ్యమంత్రిగారికి మనవి చేస్తున్నాను. ప్రభుత్వోద్యోగులు ఉద్యోగంలో ఉండి చనిపోయినప్పుడు వారి కుటుంబ సభ్యులకు ఉద్యోగం లేక ఏదన్నా యాక్సిడెంటులో చనిపోయినప్పుడు వారికి సర్వీస్ ఉన్నన్ని రోజులు వారి జీతం వారి కుటుంబానికి ఇవ్వడం జరుగుతూ ఉన్నది. ఆ విధంగా ఈ శాసన సభ్యునికి పదవీకాలం 1999 వరకు వున్నది. అప్పటివరకు వారి కుటుంబానికి ఆర్థిక సహాయం చేసేందుకు ప్రభుత్వం ఆలోచించాలని నేను మీద్వారా ముఖ్యమంత్రిగారికి మనవి చేస్తున్నాను. శ్రీ కృష్ణారావుగారు చనిపోవడం మాకు ఎంతో బాధాకరంగా వున్నది. మా పార్టీ తరపున వారి ఆత్మకు శాంతి కలగాలని కోరుతూ వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియచేస్తూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి (నర్సాపూర్):- అధ్యక్షా, శ్రీ కృష్ణారావుగారు శాసన సభకు రెండుసార్లు ఎన్నికైనారు. మొన్న సాధారణ ఎన్నికల్లో కూడా ఎన్నిక కావడం జరిగింది. వీరు బలహీనవర్గాలకు చెందిన వ్యక్తి. వారికి అందరితోను పరిచయం ఉండేది. అందరి శాసనసభ్యులతోను కలసిమెలసి ఉండేవారు. ఆయనకు అకస్మాత్తుగా రోడ్డు ప్రమాదం జరిగింది. ఆసుపత్రిలో వారికి ఆపరేషన్ జరిగినా కోలుకోలేదు. మా యొక్క పార్టీ తరఫున వీరికి తీవ్రమైన సంతాపం తెలుపుతూ వారి కుటుంబానికి సానుభూతి తెలుపుతూ ముఖ్య మంత్రిగారు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని బలపరుస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- అధ్యక్షా, కృష్ణారావుగారు 1983 లో, 1985 లో నాతోబాటే శాసన సభ్యులుగా ఉన్నారు. 1994 సంవత్సరంలో ఎన్నికైన తరువాత నాతోబాటే కమిటీలో సభ్యులుగా ఉండేవారు. కమిటీలో వారు చాలా సౌమ్యులుగా వుండేవారు. వారి మరణానికి మేము తీవ్రంగా బాధపడుతున్నాము. మాపార్టీ తరఫున వారి కుటుంబానికి తీవ్రమైన సంతాపాన్ని తెలియజేస్తూ ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని బలపరుస్తూ సెలవు తీసుకుంటున్నాను.

10.40 ఉ. | శ్రీ పి. పురుషోత్తమరావు (సిర్పూర్):- అధ్యక్షా, శ్రీ ఉండ్రు కృష్ణారావుగారి అకాలమరణము చాలా విచారకరమని మనవిచేస్తున్నాను. వారి కొద్దికాలములోనే,

వారి నియోజకవర్గ ప్రజలయెడనే కాకుండా ఇతర వర్గాల ప్రజలపట్ల వారు అత్యంత సౌమ్యతను, నమ్రతను చూపేవారు వారు అనేకసార్లు ఎన్నికయ్యారు వారి మరణము, వారి నియోజకవర్గానికే కాకుండా యావద్దేశానికే తీరనిలోటుగా నేను భావిస్తున్నాను గౌరవనీయ ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన సంతాప తీర్మానాన్ని బలపరుస్తూ మా డి పి ఎఫ్ తరఫున వారి కుటుంబానికి సానుభూతిని తెలుపుతూ, వారి ఆత్మకు శాంతిని కలుగజేయాలని భగవంతుడిని ప్రార్థిస్తూ సెలవు తీసుకొంటున్నాను

శ్రీ ఎ జె వి బుచ్చి మహేశ్వరరావు (అల్లవరం).– అధ్యక్షా, గౌరవనీయ ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన సంతాప తీర్మానాన్ని బలపరుస్తున్నాను శ్రీ ఉండ్రు కృష్ణారావుగారు ఒక మధ్యతరగతి రాజకీయ కుటుంబములో జన్మించారు రాజకీయమంటే - పార్టీలన్నా ఎంతో పెన్నిధి వుండేవారు 1982 లో, అన్న తారక రామారావుగారు తెలుగు దేశం పార్టీని ప్రారంభించినప్పుడు, వారు తెలుగు దేశం పార్టీలో జాయిన్ అయి, పార్టీ తరఫున స్కైకిల్ మీదనే తిరిగి కృషిచేసిన పరిస్థితిని మనము మరువలేము కృష్ణారావుగారు 1983 ఎలెక్షన్‌లో అత్యధిక మెజారిటీతో వారి నియోజకవర్గ శాసన సభ్యుడిగా ఎన్నికయి, అక్కడున్నటువంటి ప్రజలతో ఎంతో సత్సంబంధాలు పెట్టుకోవడమే కాకుండా, వాళ్ళ ఇళ్ళలో ఒక బంధువుగా వారు మెలిగేవారు వారు ఎప్పుడూ స్కైకిల్‌పైనే గానీ లేదా మోటార్ స్కైకిల్‌పైన గాని వెళ్ళి పార్టీ పనులు చేసెడివారు కానీ, అట్టహాసముగా కారులో వెళ్ళే వారు కాదు వారు నిరాడంబర జీవి, ప్రజలతో మంచి సంబంధాలు కలిగివున్నారు వారు 1985 లో తిరిగి అత్యధిక మెజారిటీతో విజయం సాధించారు ఆయన ఎన్నో హౌస్ కమిటీలలో మెంబరుగా వున్నారు టి·టి డి బోర్డు సభ్యులుగా కూడా వున్నప్పుడు, మేము ఎప్పుడూ వారిని 'వెంకటేశ్వరస్వామి, , దేవుడు అని అనేవారము వారు మా ప్రక్క నియోజకవర్గ సభ్యులు వారి దగ్గరకు వెళ్ళి ఏదయినా కార్యక్రమం చెప్పినప్పుడు, 'ధర్మం, న్యాయం' అయితేనే చేయండి" అని చెప్పెడివారు వారు సౌమ్యులు, నెమ్మదస్తులు, అందరితో కలిసి మెలిసి పనిచేసే వారు 1994లో వారు తెలుగుదేశం పార్టీ తరఫున మరల ఘన విజయం సాధించారు అయితే వారు సంతోషం అనేది లేకుండగానే ఎన్నికలలో బాగా తిరగడం, వారి ఆరోగ్యం చెడిపోవడం జరిగింది వారు విజయం సాధించిన మరునాడే ఆసుపత్రి పాల్కైన విషయం అందరికి తెలుసు కానీ ఆయన తిరిగి కోలుకోకుండానే ఒక్కసారే మనుషుల సహాయంతో హౌస్‌కు వచ్చి కూర్చున్నారుతప్ప, తిరిగి హౌస్‌కు రాకపోవడం విచారకరం వారి కుటుంబం చాలా పెద్దది· వారికి ఒక కుమారుడు, 9 మంది ఆడపిల్లలున్నారు· ఎట్లా ఈదుకుపోతున్నారో అగమ్యగోచరము దళితవర్గమునుండి వచ్చిన వారి కుటుంబానికి ప్రభుత్వపరంగా ఏదయినా సహాయం చేసి వారిని ఆదుకుంటే మంచిగా వుంటుంది· ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన సంతాప తీర్మానాన్ని బలపరుస్తూ ఈ అవకాశ మిచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను

శ్రీ చిక్కాల రామచంద్రరావు.– స్పీకర్ సార్ శ్రీ ఉండ్రు కృష్ణారావుగారు అకాల మరణానికి గురికావడం ఎంతో విచారకరం వారు తూర్పు గోదావరి జిల్లా నగరం నియోజకవర్గంనుండి మూడుసార్లు ఎన్నికయ్యారు నాలుగుసార్లు ఎన్ టి· రామారావుగారు వారికి టి డి పి· తరఫున టికెట్ ఇచ్చారు 1983 లోను, 1985 లోను వారు మంచి మెజారిటీతో గెలుపొందారు 1989 లో ఓడిపోయారు· 1994 లో మరల మంచి మెజారిటీతో గెలుపొందారు· తెలుగు దేశం పార్టీ ప్రారంభించినప్పటినుండే వారు రామారావుగారి నాయకత్వములో వారికి విధేయుడిగా వుండి, పార్టీ ఆశయాలమేరకు పనిచేస్తూ వచ్చారు· ప్రజల మన్ననలు పొందుతూ, ఆడంబరాలు లేకుండా, నిరాండబర జీవిగా, ఎం ఎల్·ఏ· అను భావన లేకుండా, చాలా సింపుల్‌గా వుండే వ్యక్తి వారు ఎస్ సి నియోజకవర్గమునుండి, బడుగు, బలహీనవర్గంనుండి వచ్చిన వారు, ప్రతి యొక్కరికీ దగ్గరగా వుంటూ, దళితుల, రైతుల సమస్యలను సాకల్యంగా వారితో చర్చించి, వారి సమస్యలను తీర్చేడివారు వారు అజాత శత్రువని చెప్పవచ్చు· వారు కోపం అనేది ఎప్పుడూ ఎరుగరు; నిగర్వి, ఇటువంటి వ్యక్తిని మనం కోల్పోవడం శాసనసభకు ఎంతో విచారకరం· వారి కుటుంబ సభ్యులకు నా సానుభూతిని తెలుపుతూ, వారి ఆత్మకు శాంతిని చేకూర్చాలని భగవంతుడిని కోరుతూ సెలవు తీసుకొంటున్నాను·

శ్రీ మెట్ల సత్యనారాయణరావు (అమలాపురం):– అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన ఈ యొక్క సంతాప తీర్మానాన్ని బలపరుస్తున్నాను· 1994 లో నగరం శాసన సభ్యుడిగా అఖండ విజయం సాధించిన శ్రీ ఉండ్రు కృష్ణారావుగారి ఆకస్మిక మరణంపట్ల నా సానుభూతిని తెలియజేస్తున్నాను· ఆన శాసనసభ్యుడిగా 1983 లో, అదేవిధంగా 1985 లో రిజర్వుడు నియోజకవర్గంనుండి గెలుపొందారు· వారు, వారి నియోజకవర్గములోనే కాకుండా, మిగిలిన నియోజకవర్గాలలో కూడా అందరితో కలిసి మెలిసి వుంటూ, వారితో మంచిగా మసలుతూ, ఆ ప్రాంతాలలోని అన్ని సమస్యలను పరిష్కరిస్తూ, తాను ఎం·ఎల్·ఏ· అను భావన లేకుండా హుందాగా వుండెడివారు ఉండ్రు కృష్ణారావుగారు 1994 లో ఎన్నికయిన తరువాత, ఒక రోజు మాత్రమే శాసనసభకు వచ్చి, ఆ తరువాత మరల కోలుకోలేని రీతిలో ఆకస్మిక మరణం చెందారు· ఇంతవరకు గౌరవ సభ్యులు చెప్పినట్లుగా వారు బడుగువర్గం నుండి వచ్చిన శాసనసభ్యులు; వారి కుటుంబము చాలా పెద్దది· వారికి ఒకే ఒక కుమారుడ, 9 మంది ఆడ పిల్లలు, ఇంకనూ నలుగురు ఆడపిల్లలకు పెండ్లి చేయవలసి వుంది· వారి కుటుంబము శోకసముద్రములో వుంది కాబట్టి గౌరవనీయ ముఖ్యమంత్రిగారు ప్రభుత్వపరంగా వారి కుటుంబానికి సహాయం చేయాలని కోరుతూ, వారి కుటుంబానికి నా హృదయపూర్వక సానుభూతిని తెలియజేస్తూ, వారి ఆత్మకు భగవంతుడు శాంతిని చేకూర్చాలని ప్రార్థిస్తూ, మీరు ఈ అవకాశమిచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను·

శ్రీ ఎ.వి. సూర్యనారాయణరాజు (రాజోలు):- అధ్యక్షా, శాసనసభ్యులు ఉండ్రు కృష్ణారావుగారు ఆకస్మికముగా మృతి చెందడంపట్ల నా తీవ్రమైన ప్రగాఢ సంతాపాన్ని తెలియపరుస్తూ, ముఖ్యమంత్రి, సభా నాయకులు ప్రవేశపెట్టిన సంతాప తీర్మానాన్ని బల పరుస్తున్నాను. కృష్ణారావుగారు మా ప్రాంతము వారు. వారి తాతగారు రాజకీయ చరిత్ర కలిగినటువంటి వారు. అటువంటి వారి కుటుంబమునుండి వచ్చిన కృష్ణారావుగారు ఎంతో మందికి సన్నిహితంగా వుంటూ అందరి మన్ననలను పొందగలిగారు. వారు కవియే కాకుండా మంచి సాహితీవేత్త, అనేక గేయాలు రచించారు. పుస్తకాలు కూడా వ్రాసినారు. అక్కడున్న హరిజనుల సమస్యలేకాకుండా, ఇతర అన్ని వర్గాల సమస్యలనుకూడా పరిష్క రించడంలో ఎంతో కృషి చేశారు. వారిది మా ప్రక్క నియోజకవర్గము కాబట్టి, మాతో అత్యంత సన్నిహితంగా వుండేవారు. వారు ఉన్నతమైన భావాలుగల వ్యక్తి, నాయకత్వ విలువకు ప్రాధాన్యత ఇచ్చెడివారు. వారి అకాల మరణంపట్ల నా హృదయపూర్వక సాను భూతిని తెలియజేస్తూ, ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన సంతాప తీర్మానాన్ని మరొకసారి బలపరుస్తూ సెలవు తీసుకుంటున్నాను

శ్రీ జి బుచ్చయ్యచౌదరి:- అధ్యక్షా, శ్రీ కృష్ణారావుగారు నాకు అత్యంత ఆత్మీయులు; నీతి నిజాయితీకి మారు పేరుగా నిలబడిన వ్యక్తి, పేద కుటుంబములో పుట్టిన వారు, నమ్మిన సిద్ధాంతాలకు కట్టుబడి పనిచేసిన మహా మనిషి వారు వారు తెలుగు దేశం పార్టీ ప్రారంభించిన నాటినుండి, పార్టీకోసము అహర్నిశలు కృషి చేసి, తూర్పుగోదావరి జిల్లాలో పార్టీని పటిష్టం చెయ్యడానికి ఎంతో కృషిచేశారు, ఇది అందరికి తెలుసు తాను నమ్మిన సిద్ధాంతాలకు కట్టుబడి పనిచేశారు. ఇక్కడ ఒక దృష్టాంతము మాత్రము మీకు చెప్పదలిచాను అతను యొక్క మహోన్నత విలువల గురించి. 1984 అగస్టులో ఒక సంక్షోభం వచ్చిన సందర్భముగా నాదెండ్ల మా జిల్లాకు వెళ్ళి హైదరాబాదు వచ్చేటప్పటికి ఉదయాన్నే అతను మా ఇంటికి వచ్చి చాలా కుట్ర జరుగుతూ ఉంది, నిన్న నాదగ్గరకు వచ్చి మంత్రిపదవి ఇస్తాము, రూ. 4 లక్షలు ఇస్తాము, మా ప్రక్కకు రా అని చెప్పి ఆ రోజున అక్కడ కుట్రదారుగా ఉన్నవారు ప్రలోభ పెడుతున్నారు రామారావుగారికి అన్యాయం చేపడు తున్నారు దయచేసి మేలుకోండని అంటూ మేల్కొలిపిన మహా మనిషి ఉండ్రు కృష్ణారావుగారు

(అంతరాయం)

Mr. Speaker:- This is only a condolence motion.

శ్రీ జి. బుచ్చయ్యచౌదరి (రాజమండ్రి):- ఎందుకంటె డబ్బుకిగాని, పదవుల కోసం గాని వెంపర్లాడకుండా నీతినిజాయితీలకు ఏ విధంగా కట్టుబడి ఉన్నాడో చెప్పడం నా ఉద్దేశం. అదే విధంగా ఆ రోజున మేమందరం కూడా ఇక్కడ ఉన్న భయానక పరిస్థితిలో బయటకు వెళ్ళినప్పుడు కట్టుబట్టలతో వచ్చాము కదా, కొంచెము, ఒక రూ. 500 దగ్గర ఉంచుకో ఏదైనా ఖర్చులు ఉంటాయని ఇస్తే మేమందరం హైదరాబాదు వచ్చిన తరువాత

రూ. 480 మరల నా చేతికి ఇచ్చారు 'ఏమయ్యా ఖర్చుపెట్టుకోలేదంటే, నాకు ఏమీ అవసరం ఉంది అని చెప్పిన పెద్ద మనిషి ఆయన నిన్న గాక మొన్న అపోలో హాస్పిటల్‌లో చేర్చినప్పుడు కూడా నేను నాలుగైదుసార్లు అటెండ్ అవడం జరిగింది దురదృష్టవశాత్తు ఎన్నికైన దగ్గరనుంచి కూడా అనారోగ్యంలోనే బాధపడుతూ ఉన్నారు ఆ సందర్భముగా హాస్పిటల్‌కు వెళ్లినప్పుడు ఆపరేషన్ అవసరమని చెప్పారు పరిస్థితి తీవ్రంగా ఉండి, ఏ బెంగుళూరుకు అయినా, ఎక్కడికైనా సరే తరలించే దానికి సిద్ధమని ముఖ్యమంత్రిగారు చెప్పినా, ఇక్కడ సన్నిహితులు అంతా దగ్గర ఉన్నారు ఇక్కడే ఆపరేట్ చేస్తే బాగుంటుందన్న నిర్ణయం తీసుకున్న సందర్భముగా ఆ రోజున కూడా నేను కోరాను ఎందుకంటే ఎంత పేదవాడో మా అందరికి తెలుసును కనుకనే ఆర్థికంగా నేను ఏదైనా సహాయం చేస్తాను కృష్ణా అంటే వారు అన్నది ఒక్కటే, వద్దన్నా అంతా కూడా ఏదో చూసుకుంటున్నారు కదా అన్నారు అంత కష్టములో ఉండి కూడా డబ్బుకు కనీసం విలువ ఇవ్వని మహామనీషి తని మీ అందరికి తెలియజేయడమే నా యొక్క ఉద్దేశం ఆ రోజు కూడా తిరస్కరించారు అవసరం అయినప్పుడు ఏదైనా ఉంటే మీరు ఆదుకోవచ్చు, నా కుటుంబాన్ని మాత్రం దయచేసి దృష్టిలో పెట్టుకోండి, భగవంతుడు ఏ విధంగా వ్రాసి ఉంచాడో ఆ విధంగా జరుగుతుందని చెప్పిన మహా మనిషి ఈ రోజున నీతినియమాలు కొరవడుతున్న రాజకీయ పరిస్థితిలో సిద్ధాంతానికి కట్టుబడి, తాను నమ్మిన విశ్వాసాల మీద కృషిచేసి అకాల మృత్యువుకు గురయ్యారు మిత్రులు కృష్ణారావు. వారి కుటుంబం చాలా పేద కుటుంబం, పెద్ద కుటుంబం, ఆర్థికంగా ఎన్నెన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబం. దానికి ప్రభుత్వపరంగా కూడా సహాయసహకారాలు అందించవలసిన అవసరం ఉందని కూడా మీ ద్వారా ముఖ్యమంత్రిగారికి విజ్ఞప్తి చేస్తూ మరి అకాల మృత్యువుకు గురయిన నా అత్యంత ఆప్తుడైన కృష్ణారావుగారి మరణానికి నా ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తున్నాను

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- చాలామంది సభ్యులు కృష్ణారావుగారి యొక్క స్థితిగతుల గురించి కూడా చెప్పడం జరిగింది. ఈ విషయములో కూడా ప్రభుత్వం పరిశీలిస్తుందని చెప్పి తెలియజేసుకుంటున్నాను.

ఆంధ్రప్రదేశ్ శాసనసభ్యులు శ్రీ ఉండ్రు కృష్ణారావుగారి మరణంపట్ల ఈ సభ వారు తమ ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తూ, శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తమ సానుభూతిని తెలియజేస్తున్నారు. శ్రీ ఉండ్రు కృష్ణారావుగారు 1983, 1985, 1994 సంవత్సరాలలో జరిగిన సాధారణ ఎన్నికలలో తూర్పుగోదావరి జిల్లా నగరం నియోజకవర్గం నుంచి శాసనసభ్యునిగా ఎన్నిక అయ్యారు. వీరు పేద, బడుగువర్గాల అభివృద్ధికై తమ జీవితాన్ని ధారపోశారు. వెనుకబడిన జాతుల ఉన్నతికై రాత్రింబవళ్లు శ్రమించారు. వీరు గత కొద్ది కాలముగా నరాల సంబంధమైన వ్యాధితో బాధపడుతూ 1995 సంవత్సరం జూలై 27వ తేదీ గురువారం తెల్లవారు ఝామున 3.00 గంటలకు మరణించారు వీరి వయస్సు 50 సంవత్సరాలు. కాబట్టి, సభ ఏకగ్రీవంగా ఈ సంతాప తీర్మానాన్ని బలపరచవలసిందిగా కోరుకుంటూ శెలవు తీసుకుంటున్నాను.

మిస్టర్ స్పీకర్.- పదవ శాసనసభ సభ్యులు శ్రీ ఉండ్రు కృష్ణారావుగారి మరణం పట్ల ఈ సభవారు తమ ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తూ, శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తమ సానుభూతిని తెలియజేస్తున్నారు. శ్రీ ఉండ్రు కృష్ణారావుగారు 1983, 1985, 1994 సంవత్సరాలలో జరిగిన సాధారణ ఎన్నికలలో తూర్పు గోదావరి జిల్లా నగరం నియోజకవర్గంనుంచి శాసనసభ్యునిగా ఎన్నికైనారు. వీరు పేద, బడుగువర్గాల అభివృద్ధికై తమ జీవితాన్ని ధారపోశారు. వెనుబడిన జాతుల ఉన్నతికై రాత్రింబవళ్ళు శ్రమించారు. వీరు గత కొద్ది కాలముగా నరాల సంబంధమైన వ్యాధితో బాధపడుతూ 1995 సంవత్సరం జూలై 27వ తేదీ గురువారం తెల్లవారు ఝామున 3.00 గంటలకు మరణించారు. వీరి వయస్సు 50 సంవత్సరాలు. వీరి ఆత్మకు శాంతి చేకూరాలని రెండు నిముషాలపాటు మౌనం పాటిద్దాము.

(గౌరవ సభ్యులందరూ నిలబడి మౌనం పాటించారు)

## (2) ఆంధ్రప్రదేశ్ శాసనసభ్యులు శ్రీ ఎం. సత్యనారాయణ మృతిపట్ల సంతాపము

Mr. Speaker:- Now the Chief Minister will move the Condolence Motion on the demise of Sri M. Satyanarayana, Member of the Xth Legislative Assembly.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- అధ్యక్షా, పదవ శాసనసభ సభ్యులు శ్రీ ఎమ్. సత్యనారాయణగారి మరణం పట్ల ఈ సభ తమ తీవ్ర సంతాపాన్ని తెలియజేస్తూ, శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నది.

Mr. Speaker:- Motion moved.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- అధ్యక్షా, శ్రీ ఎమ్. సత్యనారాయణగారిని ఎప్పుడూ కూడా ఎర్రా సత్యం అని చెప్పి పిలవడం జరిగింది. వారి వాయస్సు 34 సంవత్సరాలు. ఈ చిన్న వయస్సులోనే వారు ఎమ్.ఎల్.ఏ. అయ్యారు. అయితే ఎమ్.ఎల్.ఏ. అయి ఆరు నెలలు, ఏడు నెలలు గడవక మునుపే అరాచక శక్తుల చేతిలో 1995 ఆగస్టు 12వ తారీఖున అతి దారుణంగా హత్యచేయబడ్డారు. ఎర్రా సత్యంగారి గురించి చాలా మంది అనేక సందర్భములలో మాట్లాడినప్పుడు ఎన్నో విషయాలు చెప్పేవారు. కాని మనిషిని చూసినప్పుడు మాత్రం అందరితో నవ్వుతూ పలకరించే వ్యక్తి అని చెప్పి నేను మీకు తెలియజేసుకుంటున్నాను. అయిత ఎమ్.ఎల్.ఏ. గాక మునుపు ఏవిధంగా ఉన్నారో చాలా మంది ఎన్నో విషయాలు మాట్లాడుకోవడం జరిగింది. అంయితే ఎమ్.ఎల్.ఏ. అయిన తరువాత ఒక విషయం - ఆ విషయం కూడా ఈ హౌస్‌కి అంతా తెలుసు. ఆ ఇస్యూ జరిగిన తరువాత

ఏదయితే పారాయి. అక్కడ అంతా గలాటా జరగడం, బూత్ దగ్గర అది అయిన తరువాత మాత్రం మనిషిలో చాలా మార్పు వచ్చిందని చెప్పి నేను మీకు తెలియజేసుకుంటున్నాను తరువాత మమ్మల్ని కలిసినప్పుడు కూడా సెక్యూరిటీ కూడా వద్దని చెప్పి ఆ విధంగా నేను కూడా సమాజములో రెస్పెక్టబుల్‌గా ఉండాలి. ప్రజాసేవ చేయాలి అనే ఆశయంతో కలుపు గోరుతనంగా తిరుగుతూ ఉండేవారు. అంతేగాకుండా చాలా సందర్భాలలో నాకు చెప్పేవారు- ఆ జిల్లా శాసన సభ్యులతో కూడా కలిసి జిల్లా అభివృద్ధికి కృషి చేయాలని చెప్పి ఎంతో తపన పడ్డారని చెప్పి నేను మీకు తెలియజేసుకుంటున్నాను అందుకే ఆయన సెక్యూరిటీ కూడా తీసుకోకుండా స్కూల్ ఫంక్షన్‌కి వెళ్లడం జరిగింది - ఒక విధంగా ఆలోచిస్తే డెస్టినీ చేస్తుందని చెప్పి అనిపిస్తుంది ఆయన స్కూల్ ఫంక్షన్‌కి వెళ్లినప్పుడు కనీసం ఒకరిద్దరు గన్‌మెన్ ఉండి ఉంటే అతను చనిపోయేవాడు కాదని చెప్పి కూడా నేను మీకు తెలియజేసు కుంటున్నాను. ఆ విధంగా ఆ రోజున గన్‌మెన్ లేకుండా పోవడం దుండగులు ఒక ప్లాన్ చేసి ఏ విధంగా అయినా సరే అతని ఎదుగుదలను ఓర్వలేకుండా అతనినే హతమార్చాలనే ఉద్దేశంతోనే ఆ రోజు హత్య చేశారని చెప్పి మీకు తెలియజేసుకుంటున్నాను. దీనిని నేను తీవ్రంగా ఖండిస్తున్నానని చెప్పి మీకు తెలియజేసుకుంటున్నాను అదే విధంగా నేను ఆ నియోజకవర్గంలో చూసినప్పుడు కూడా ప్రజలతో చాలా సన్నిహిత సంబంధాలు పెట్టుకొని చాలా కార్యక్రమాలు చేపట్టారు. ఆ విధంగా అతి చిన్న వయస్సులో కూడా ఎన్నో కార్యక్రమాలు చేపట్టిన వ్యక్తి ఎర్రా సత్యమని చెప్పి మీకు తెలియజేసుకుంటున్నాను. ఓడి పోయినప్పటికి కూడా ఒక్కొక్కరి వదిని ఎవరూ తప్పుకోలేరని చెప్పి మీకు తెలియజేసు కుంటున్నాను ఆ విధంగా అయిన ఆ రోజు స్కూల్ ఫంక్షన్‌కి పోవడం, ఆ స్కూల్ ఫంక్షన్‌కి పోయేటప్పుడు కూడా హైదరాబాదులో నన్ను కన్సల్ట్ చేశారు. ఒకవేళ ఆయన కలిసి ఉంటే ఇంకా టైమ్ లేదు అని ఆ ఫంక్షన్ కూడా కేన్సిల్ అయ్యేదేమో? ఏమయినప్పటికీ కూడా మనం అనుకున్న ప్రకారం డెస్టినీ డ్రైవ్ చేస్తుందని అంటాము. ఆ విధంగా ఆయన అక్కడికి వెళ్లడం, అక్కడ దారుణంగా మర్డర్ చేయబడడం జరిగింది. దీనికి నేను నా సంతాపం తెలియజేయడమే కాకుండా ఈ సభకు ఒక అస్యూరెన్స్ ఇస్తున్నాను. ఎవరైతే ఆయనను చంపారో వారందరినీ అరెస్ట్ చేయడం జరుగుతుంది ఆ విధంగా కేసు కూడా ప్రోగ్రెస్‌లో ఉంది ఆ విధంగా తప్పకుండా ఈ కేసుకు న్యాయం జరిగి తీరుతుందని చెప్పి మీకు తెలియజేసుకుంటున్నాను. అదే విధంగా ఎర్రా సత్యం కుటుంబ సభ్యులకు, వారి బంధువులకు, వారందరికి కూడా మన సభద్వారా నా యొక్క ప్రగాఢ సానుభూతిని తెలియజేసుకుంటూ వారి యొక్క ఆత్మకు శాంతి కలిగించవలసిందిగా దేవుని ప్రార్థిస్తూ మీ దగ్గర శెలవు తీసుకుంటున్నాను

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- శ్రీ ఎమ్. సత్యనారాయణగారు జడ్చర్ల శాసనసభ్యుడు. మరి వారు అతి చిన్న వయస్సులోనే ఎమ్.ఎల్.ఏ. కావడం జరిగింది. మరి ఆయనకు ఎర్రా సత్యంగా బాగా పేరు, ప్రసిద్ధి ఉంది. ఆయిన ఎమ్.ఎల్.ఏ. అయిన తరువాత వారి నియోజకవర్గంలో కార్యక్రమాలు కాని మరి ప్రజల కార్యక్రమాలు కానీ చేపట్టడం జరుగుతూ ఉండేది. అతని మర్డర్ అన్నది ఒక ప్లాన్ ప్రకారం జరిగినట్లు మాకు

అనిపిస్తూ ఉంది ఆ సంఘటన అంతా చూస్తూ ఉంటే. మరి ముఖ్యంగా, ఎర్రా సత్యం స్కూల్ ప్రారంభోత్సవానికి ఆగస్టు 15న వస్తానని చెప్పినా కాదు మీరు ఆగస్టు 12వ తేదీనే రావాలని అక్కడ ఉన్న సర్పంచ్, వారు కోరడం జరిగిందని అక్కడ ఉన్న పేపర్స్‌లో రావడం జరిగింది. అప్పుడే ప్రైమరీ స్కూల్ భవన ప్రారంభోత్సవం పొద్దున 10 గంటలకు ఉంటే అయన సాయంత్రం 4 గంటలకు అక్కడికి వెళ్లడం జరిగింది. ఆ కార్యక్రమం

11.00 ఉ.

అంతా పూర్తిఅయిన తరువాత అతను వెళ్లిపోతుంటే ఆ స్కూల్ సిబ్బంది అతన్ని అవి మీతో ఫోటో దిగాలని చెప్పడం, అతను ఫోటో దిగే సమయాన ఒక వ్యక్తి రివాల్వర్‌తో అతి దగ్గరి నుంచే మూడు రౌండ్లు కాల్పులు జరిపి అతన్ని చంపడం జరిగింది. వెంటనే అతను రక్తపు మడుగులో కుప్పలా కూలిపోవడం జరిగింది. నేను మనవిచేసేది ఏమిటంటే అతన్ని వెంటనే దగ్గరలో వున్న రామిరెడ్డి హాస్పిటల్‌కు తేసుకువెళ్లడం జరిగింది కాని అక్కడి డాక్టర్లు నిస్సహాయతను వ్యక్తం చేయడం జరిగింది. ఆ తరువాత మహబూబ్‌నగర్‌లోని హాస్పిటల్‌కు తేసుకుపోతే అతన్ని హాస్పిటల్‌కు తీసుకురాకముందే చనిపోయాడని డాక్టర్లు చెప్పడం జరిగింది. అసలు ఈ హత్య వెనుక కొంతమంది గౌరవ సభ్యులు ఉన్నారని కూడా తెలియ జేయడం జరిగింది. మహబూబ్‌నగర్‌లో వెంకటేశ్వర కాలనీ దగ్గర వున్న ఒక పబ్లిక్ టెలిఫోన్ బూత్‌నుంచి హైదరాబాదులో వున్న మంత్రులకు, కొద్దిమంది శాసనసభ్యులకు ఫోన్ చేశారని తెలియడం జరిగింది. అక్కడినుంచి ఎవరికైతే ఫోన్ చేశారో ఆ టెలిఫోన్ నెంబర్స్‌ను సి.బి.సి ఐ.డి. వారు గానీ, ఎర్ర సత్యం ఫాలోయర్స్‌గానే తీసుకోవడం జరిగిందని చెప్పడం జరిగింది. మేము ఇంతకుముందే మా పార్టీ తరఫున డిమాండ్ చేశాం, మేము డిమాండ్ చేసింది ఏమిటంటే ఎవరైనా ఒక వ్యక్తి శాసనసభ్యుడిగా ఎన్నికైన తరువాత అతన్ని గౌరవంగా చూడడంగాని, అదేవిధంగా అతనికి ఇవ్వవలసిన ప్రివిలేజెస్ కానీ ఇవ్వాలని మనవిచేసాం. అధ్యక్షా, ఈ రాష్ట్ర ప్రభుత్వం వచ్చాక ఎం.ఎల్.ఏ.ల నుంచి గన్‌మన్‌లను విత్‌డ్రా చేయడం జరిగింది. అలా గన్‌మెన్‌లను విత్‌డ్రా చేసేటప్పుడు మా పార్టీ తరఫున వరదరాజులు రెడ్డిగారుగాని, ఇతర శాసన సభ్యులుగాని పోడియంలోకి వచ్చి కూర్చోవడం జరిగింది. అదే విధంగా మేము కూడా ఎం ఎల్ ఏ.లకు రక్షణ కల్పించాలని మీతో పర్సనల్‌గా చెప్పడం జరిగింది. రక్షణ కల్పించాలని మీరు కూడా ప్రభుత్వానికి చెప్పారు. మీ మాటకు ప్రభుత్వం స్పందించిందో లేదో తెలియదు కాని ఇప్పటికీ అదే పద్ధతి ఉంది. ఎం.ఎల్.ఏ.ల నుంచి గన్‌మెన్‌లను విత్‌డ్రా చేసేటప్పుడు అలా విత్‌డ్రా చేయవద్దని అసెంబ్లీలో మేము ప్రభుత్వాన్ని కోరినప్పటికీ విత్‌డ్రా చేయడం జరిగింది. నక్సలైట్ల బెడద వున్న ప్రాంతాల ఎం.ఎల్.ఏ.లకు మాత్రమే గన్‌మెన్‌లను ఇచ్చామని చెప్పారు. మహబూబ్‌నగర్ జిల్లాలోని జడ్చర్ల నియోజకవర్గం నక్సలైట్ ఏరియా కాదా అని మీద్వారా ముఖ్యమంత్రిగారిని ప్రశ్నిస్తున్నాను. ఎర్ర సత్యంగారి ఏరియా నక్సలైట్ ఏరియా, అలాంటప్పుడు అతనికి ఇచ్చిన గన్‌మన్‌ను ప్రభుత్వం ఎందుకు విత్‌డ్రా చేసిందో అర్థం కాకుండా ఉంది. ముఖ్యంగా ఎర్ర సత్యం చనిపోవడానికి కొద్ది రోజుల ముందు టెలిఫోన్ బూత్‌నుంచి ఎవరికైతే ఫోన్ చేశారో ఆ శాసనసభ్యుల నెంబర్లు, మంత్రుల నెంబర్లు తీసుకోవడం జరిగిందని చెప్పడం జరిగింది. ఈ సందర్భంలో మీద్వారా ముఖ్యమంత్రిగారికి మనవిచేసేది ఏమిటంటే మాటలతో ఏదో చేస్తామంటే అయ్యేది కాదు. మృత్యువు వెంబడిస్తుంది, చనిపోక

తప్పదనే పద్ధతిలో మాట్లాడి శాసన సభ్యులనుంచి గన్‌మెన్‌లను విత్‌డ్రా చేస్తే, అదేవిధంగా ముఖ్యమంత్రిగారి ఎస్కార్ట్‌ను విత్‌డ్రా చేస్తే మృత్యువు వెంటాడుతూనే ఉంటుంది ఎక్కడికి వెళ్లినా. మృత్యువు వెంటాడకూడదనే ఉద్దేశంతోనే గన్‌మెన్‌లను ఏర్పాటు చేయడం జరిగింది. అందువల్ల నేను అడిగేది అసలు అతనినుంచి గన్‌మెన్‌ను ఎందుకు విత్‌డ్రా చేశారు? ఆరోజు అతను అక్కడికి రానన్నా కూడా బలవంతంగా తీసుకుపోవడం జరిగింది. వీటన్నింటికీ కారణాలేమిటి? మీరు సి.బి.సి.ఐ.డి ద్వారా ఎంక్వయిరీ జరిపించినట్లయితే ఈ కేసుకు సరైన న్యాయం జరగదు. ఈ హత్యకు పాల్పడిన వారి వెనక ఎవరు ఉన్నారో తెలుసుకోవాలంటే సి.బి.ఐ ఎంక్వయిరీ వేయండి. అప్పుడే వారు తప్పక బయటపడతారని మనవి చేస్తున్నాను. శాసన సభ్యులకు రక్షణ కల్పించే బాధ్యత మీపై ఉంది. మీరు ఎం చెప్పినా ప్రభుత్వం పట్టించుకోనప్పుడు మీరేంచేస్తారో మాకు అర్థంకాని పరిస్థితి ఉంది. ఈ రోజు ఉదయం సభకు రాగానే కొందరు ఎం.ఎ.ఏ.లు తమపై 302 కేసేస్ పెట్టారని ఎడ్జర్న్‌మెంట్ మోషన్‌కు నోటీసు ఇవ్వడం జరిగింది. అసెంబ్లీలో మాత్రమే ఎం.ఎల్.ఏ.లను గౌరవించడం, బయటకు పోతే వేరే విధంగా వ్యవహరించే పద్ధతి చాలా విచారకరమైందని మనవిచేస్తున్నాను. ఎర్ర సత్యంగారు చనిపోవడం చాలా దు:ఖకరమైన విషయం వారి మరణంపట్ల విచారాన్ని ప్రకటిస్తూ వారి కుటుంబానికి సానుభూతిని తెలియజేస్తున్నాను

శ్రీ డి. చినమల్లయ్య(ఇందుర్తి):– అధ్యక్షా, ఎర్ర సత్యంగారి వయసు చాలా చిన్న వయసు. చిన్న వయస్సులోనే వారు శాసనసభ్యుడు కావడం, వారు పాఠశాల భవనం ప్రారంభోత్సవానికి వెళ్లినప్పుడు పలువురి సమక్షంలోనే వారిని హత్య చేయడం జరిగింది. ప్రజాస్వామ్య ప్రభుత్వంలో ఈ విధంగా పలువురి సమక్షంలోనే ఒక శాసనసభ్యుడిని హత్య చేయడం గమనంలోకి తీసుకోవాలి. పలువురి సమక్షంలోనే హత్య చేయబడడం ఇటు పోలీసు యంత్రాంగంగానే, అటు నిఘా విభాగాలుగానే, ప్రభుత్వంగానే గమనంలోకి తీసుకోవలసిన అవసరం ఉంది. దీనికి ప్రభుత్వ వైఫల్యమే కారణమని తెలుస్తోంది. దీనిని గమనించవలసి ఉంది పుట్టిన ప్రతివ్యక్తీ మరణించక తప్పదన్నది ప్రకృతి ధర్మమే అయినా ఈ విధంగా దుర్మార్గంగా హత్యగావింపబడడం చాలా శోచనీయమైన విషయం. ఇకముందు ఇలాంటివి జరగకుండా ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవలసిందిగా కోరుతూ ఎర్ర సత్యంగారి కుటుంబానికి మా పార్టీ తరఫున ప్రగాఢమైన సానుభూతిని తెలియజేస్తూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ పి. రామయ్య(నిడుమోలు):– అధ్యక్షా, సత్యనారాయణగారు చాలా చిన్న వయసులోనే శాసనసభ్యుడు కావడం, ప్రజల గుర్తింపులోకి రావడం కూడా జరిగింది. వారు అరాచక శక్తుల చేతిలో ఘాతుకంగా చనిపోయారు. ఈ సంఘటన మనందరికీ, అలాగే ప్రభుత్వానికి ఒక కర్తవ్యాన్ని గుర్తుకు తెస్తున్నది. అదేమిటంటే ఆరాచక శక్తుల పట్ల ప్రభుత్వం అప్రమత్తంగా ఉండవలసిన అవసరం ఉంది. ఇలాంటి శక్తులను అణచివేసే విషయంలో ప్రభుత్వం కఠినంగా వ్యవహరించవలసిన అవసరం ఉందన్న విషయాన్ని కూడా ఈ సంఘటన గుర్తుచేస్తున్నది. ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన ఈ సంతాప తీర్మానాన్ని బలపరుస్తూ, వారి కుటుంబానికి సానుభూతిని తెలియజేస్తూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ ఆర్. దామోదరరెడ్డి - అధ్యక్షా, మెతుకుడు, జడ్చర్ల శాసన సభ్యుడు యం. సత్యనారాయణగారి మృతిపట్ల నేను అదేవిధంగా డి పి ఎఫ్ గ్రూపు తరపున కూడా వారి కుటుంబానికి సంతాపన్ని తెలియజేస్తూ, వారి ఆత్మకు శాంతి కలగజేయాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నాను. ఈ సందర్భంలో మీకు ఒక విషయం గుర్తుచేయదలచు కొన్నాను. గతంలో ఈ సభలో వంగవీటి మోహనరంగారావు, శివారెడ్డిగారి వంటి గౌరవ సభ్యులు తమకు రక్షణ కల్పించాలని అడిగినప్పుడు కూడా మేమంతా అధ్యక్షస్థానంలో ఉన్నవారిని అభ్యర్థించాం. ప్రార్థించాం. అయినప్పటికీ మనం వారిని కాపాడుకోలేకపోయాం. ... అయినా కూడా అందరినీ కూడా కాపాడుకోలేకపోయాము. అదే విధంగా ఇక్కడ గల ఉ... శాసనసభ్యులు ఆత్మరక్షణ కోసం గన్‌మెన్‌ని అడిగినప్పుడు కూడా, మీరు హామీ ఇచ్చారు కానీ అది ఎంతవరకూ అమలు జరిగిందో ఒకసారి ప్రభుత్వాన్ని అడగవలసిందిగా కోరుతున్నాను. ఈ శాసనసభ్యులందరి ఆత్మరక్షణ కొరకు ఒక నిర్దిష్టమైన పద్ధతి మాత్రం ఉండాలి. గతంలో ఎక్స్‌ట్రీమిస్ట్స్ ఏరియాస్‌లో గలవారికి, వారి ప్రాణాలకు హాని ఉందని ఆత్మరక్షణ కోసం గన్‌మెన్‌లను ఇచ్చారు. నేను ఇదివరకు ఒకసారి ఈ శాసనసభలో మీ అధ్యక్షతలోనే మాట్లాడినప్పుడు ఆనాడు ఉన్న ముఖ్యమంత్రి రామారావుగారి దృష్టికి కూడా తెచ్చాను. దీనికి ఇదివరకు గల ప్రభుత్వం గన్‌మెన్‌లను దొంగలకు, రౌడీలకు, గూండాలకు ఇచ్చింది, మీరు ఆ విధంగా ఇవ్వనందుకు అభినందిస్తున్నాను అని అన్నాను. కానీ ఈ ప్రభుత్వం ఏం చేస్తోందో ఒకసారి ఆలోచిస్తే శాసన సభ్యులకు ఆత్మరక్షణ మేమందరం ప్రార్థించినా కూడా గన్‌మన్‌ను ఇవ్వలేకపోయారు. ఇదే ప్రభుత్వం మళ్ళీ రౌడీలకు, గూండాలకు వారి ఆత్మరక్షణార్థం పోలీసును ఇస్తున్నారు. హోం మినిస్టరుగారు స్వయంగా వ్రాసిన ఒక ప్రతిని మీకు పంపుతున్నాను.

(గౌ. అధ్యక్షుల వారికి ప్రతిని పంపడం జరిగింది.)

రౌడీ షీటర్స్‌కు రక్షణ కల్పించి, శాసన సభ్యులకు ఇవ్వకపోవడం ఎంతవరకూ సమంజసమో ఆలోచించాలి. శాసన సభ్యులకు ఒక పాలసీ పెట్టండి. ఎక్స్‌ట్రీమిస్ట్స్, ఫ్యాక్షనిస్ట్స్ గల ఏరియాలలో ఉండేవారికి ఏ విధంగా ఇవ్వాలో ఆలోచించాలని కోరుతూ శాసన సభ్యులు ఎం. సత్యనారాయణగారి మృతిపట్ల సంతాపాన్ని తెలుపుతూ, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, వారి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎ. మాధవరెడ్డి:- అధ్యక్షా, సెక్యూరిటీ విషయంలో చెబుతాను.

మిస్టర్ స్పీకర్.- నో, ఇది కండోలెన్స్ మోషన్.

Sri Asaduddin Owaisi:- Mr. Speaker Sir, I express my deep sense of sorrow and sympathy to the family of Sri Erra Satyam. It is the responsibility of the Government to provide full security to the Hon'ble Members of the House; and as it has been pointed out by the Hon'ble Member of Chandrayanagutta that even the kith and kin of the M.L.A.'s family are not being spared. The best support and sympathy which we can give to the bereaved family is, by making sure that the

killers are sent to prison and we have also to make sure that this sort of incident and this sort of gruesome killing does not occur again.

రెవిన్యూ శాఖామంత్రి (శ్రీ టి· దేవేందర్ గౌడ్):– అధ్యక్షా, సత్యనారాయణగారు శాసనసభకు ఎన్నికయిన తరువాత – ఆనాడు వెనుకబడిన తరగతులకు చెందిన శాఖ నావద్ద ఉన్నందున ఎన్నో సందర్భాలలో తన నియోజకవర్గానికి సంబంధించే కాకుండా జిల్లాలోను వెనుకబడిన వర్గాల వారి సమస్యలను నా వద్దకు తీసుకురావడం జరిగింది· అదే విధంగా ఈ సందర్భంలో మీ దృష్టికి ఒక విషయాన్ని తెస్తున్నాను· దురదృష్టవశాత్తు, ఆనాడు మునిసిపల్ ఎన్నికలలో జరిగిన సంఘటనలో ఆనాటి గౌరవ ముఖ్యమంత్రి, మా పార్టీ అధ్యక్షుడిగా గల రామారావుగారు నన్ను, వి·వి· మోహన్‌రెడ్డిగారిని పిలిచి చెప్పారు· అధికారులు ఒకరకంగా చెబుతున్నారు, పార్టీ వర్కర్స్ ఒక రకంగా చెబుతున్నారు, మీరు వెళ్ళి, నాయంత్రానికి వాస్తవ విషయాన్ని తెలుసుకుని, ఒక నివేదిక ఇవ్వమని'-చెప్పారు· మేము అక్కడకు వెళ్ళి జరిగిన సంఘటన వారి దృష్టికి తెస్తే, ఉదయం నా వద్దకు వచ్చి ఆ సంఘటన వివరాలు అడగలేదు· ఆ తరువాతకూడా ఎన్నడూ సత్యం నన్ను అడగలేదు· ఆ సంఘటన జరిగిన రోజునకూడా జిల్లా శాసనసభ్యులంతాకలసి మా ఇంటికి వచ్చారు· ఆనాడు డి·సి·సి·బి·, డి·సి·ఎం·ఎస్· సెలక్షన్స్ జరిగాయి· ఆ అధ్యక్షులను పరిచయం చెయ్యడం జరిగింది· మహబూబ్‌నగర్ జిల్లా శాసన సభ్యులతో పాటు సత్యనారాయణగారు కూడా మా ఇంటికి వచ్చారు· ఆ సందర్భంలో నవ్వుతూ, ప్రశాంతంగా ఉన్నారు· వెళ్ళే ముందు నేను అడిగాను· ఎక్కడకు వెడుతున్నావు అని అడిగాను· క్వార్టర్స్‌కు వెడుతున్నానని చెప్పారు· అందరూ వెళ్ళిపోయినా తరువాత నా వద్దకు వచ్చి ఒక వెనుకబడినవర్గానికి చెందిన వ్యక్తికి డి·సి·ఎం·ఎస్· అధ్యక్షుడిగా ఇప్పించుకోగలిగాను అని సంతోషంగా నాలో చెప్పారు· తనను గురించి సమాజమంతా ఏదో చెప్పుకుంటున్నదని, తాను మంచి పేరు తెచ్చుకోవాలని చెప్పేవారు· సెక్యూరిటీ ఎందుకు, మీరంతా తిరగడం లేదా, నాకెందుకు అని, ప్రజలతో ఉంటాను, ప్రజల సమస్యలు తీరుస్తాను, మంచి పేరు తెచ్చుకుంటాను అనే భావంతో ఉండే వారు· మంచి పేరు వచ్చి, ప్రజానాయకుడిగా ఎదుగుతున్న దశలో· ఇటువంటి దురదృష్ట సంఘటన జరిగినందున నాకు చాలా బాధకలిగింది· చిన్న వయసులో, వెనుకబడిన తరగతులకు చెందిన నాయకుడు చనిపోవడం నిజంగా చాలా లోటుగా నేను భావిస్తూ, వారి కుటుంబానికి ప్రగాఢమైన సానుభూతిని తెలియజేస్తూ, ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని అందరూ ఆమోదించాలని కోరుతున్నాను·

శ్రీ ఆర్· చంద్రశేఖరరెడ్డి (వనపర్తి):– అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రిగారు మా జిల్లా శాసన సభ్యుడి మృతిపట్ల ప్రవేశపెట్టిన తీర్మానాన్ని బలపరుస్తున్నాను· వారు చాలా కాలం జిల్లా పార్టీలో పనిచేశారు· నేను మా జిల్లా పార్టీ అధ్యక్షుడిగా చాలాకాలం పని

చేశాను. నాతోపాటు వారు ఉపాధ్యక్షులుగా చేశారు. ఎప్పుడూ యూత్‌కి సంబంధించిన సమస్యలను హైదరాబాదులో మంత్రుల దృష్టికి అధికారుల దృష్టికి తేవాలంటే తప్పకుండా అందరం కలసి వెళ్ళేవారం. జిల్లా శాసనసభ్యులకు ఎవరికి ఏ సమస్య వచ్చినా, శాసన సభ్యులంతా మూకుమ్మడిగా రిప్రజెంట్‌చేసి, వాటిని సాధించాలనే ఉద్దేశంతో గత 10 నెలలుగా 20, 25 సార్లయినా అందరం కూడా హైదరాబాదులో కలసి, జిల్లా సమస్యల కోసం, వాటి పరిష్కారం కోసం చేసిన ప్రయత్నాలలో ఆయన భాగం చాలా ఉంది. మమ్మల్ని ఎప్పటి కప్పుడు ఇన్‌స్పైర్ చేస్తూ, జిల్లా సమస్యల పట్ల పరిష్కారం విషయంలో పాత్రవహించేవారు ఆయన పాప్యులారిటీ గురించి చెప్పాలంటే అమరచింత, పెద్దచింతకుంట సర్పంచ్‌గా ఉన్నారు. జడ్చర్ల నుంచి 56 వేల ఓట్ల మెజారిటీతో ఎన్నికయిన పరిస్థితి చూస్తే ఆయన పాప్యులారిటీ ఏమిటో అర్థం చేసుకోవచ్చు. ప్రత్యేకంగా యువకులు, బడుగువర్గాలు వారి ఇబ్బందులలో సత్యం అన్న వద్దకు వెడితే సమస్య పరిష్కారం అవుతుందనే నమ్మకంతో ఉండేవారు. వారిలో అటువంటి వాతావరణాన్ని కల్పించారు. పెద్దలు దేవేందర్‌గౌడ్‌గారు చెప్పారు. మేము అందరం కూడా ప్రత్యేకంగా రామారావుగారిని, డాక్టర్ వెంకటేశ్వరరావుగారిని ఆ రోజు సిటీలో లేనందున కలుసుకోలేకపోయాము. దేవేందర్‌గౌడ్‌గారి వద్దకు వెడితే వారు ఒక గంట సేపు బయటకు వెళ్ళారు జిల్లా విషయాలు మేము మాట్లాడుకోవడం జరిగింది జిల్లా అభివృద్ధి కోసం అందరం గట్టి ప్రయత్నం చేసి, గతంలో ఎన్నడూ జరగనంత అభివృద్ధి చేసి, చూపాలని ఆనాడు వారు చెప్పిన విషయాన్ని గుర్తు చేస్తున్నారు ఆ రోజు ఉదయం మా జిల్లా శాసనసభ్యులు కొల్లాపూర్ ఎం ఎల్ ఏ గారి ఇంటిలో సమావేశం అయితే సత్యంగారు జాండిస్‌తో బాధపడుతున్నారు, రెస్టు తీసుకోండి అన్నాము. రెస్టు తీసుకుందా మంటే వదిలిపెడతారా, జనాలు వస్తున్నారు అన్నారు. వారం రోజులు ఏటయినా వెళ్ళి రెస్టు తీసుకోమంటే, ఇంత సుదీర్ఘమైన గ్యాప్ వస్తుందని ఊహించలేదు. ఆనాటి పరిస్థితి చూస్తే

11.00 ఉ.

ఎంతో బాధకలుగుతుంది నవ్వుతూ, నవ్విస్తూ, వేగంగా పనులుజరగాలని, మన మీద అంటే నమ్మకం పెంచుకోవాలని అనే భావంతో ఉండే వ్యక్తి ఈనాడు మన మధ్య లేక పోవడం అంటే ఎంతో బాధకలుగుతుంది. ఆయనకు పెళ్ళికాలేదు. మా జిల్లా శాసనసభ్యుల మందరమూ పెళ్ళిచేసుకోమని, పెళ్ళిచేసుకుంటే నీకు కూడా బాధ్యతలు ఉండి సంసారంలో కష్ట సుఖాలు తెలుస్తాయని, జిల్లాలో మంచిపేరు తెచ్చుకునే దానికి అవకాశం ఉంటుందని చెప్పాము. మీరు అందరూ ఏమి చెప్పినా నా మంచికే అని జిల్లా అభివృద్ధికి మీరు అందరూ కలసి వస్తున్నారు, నా వ్యక్తిగతంకు సంబంధించిన సలహాను పాటిస్తాను అని చెప్పిన వ్యక్తి. ప్రత్యేకించి బ్యాచలర్‌గా ఉన్నప్పటికీ ఎవరికి ఎప్పుడు ఏ సమస్య వచ్చినా అర్ధరాత్రి అయినా, అపరాత్రి అయినా ప్రజానీకంకోసం పనిచేస్తున్న తరుణంలో ఈ హత్యకు గురి కావడం చాలా బాధాకరం. అతను లేని లోటు జిల్లాలో కనిపిస్తున్నది. ఆర్గనైజేషన్‌పరంగా, యూత్‌ను మొబిలైజేషన్ చేసేపరంగా ఆయన లేని లోటు కొట్టవచ్చినట్లుగా కనిపిస్తున్నది. ఆయన కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సంతాపాన్ని తెలుపుతూ ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ శెలవు తీసుకుంటున్నాను.

శాసనసభ సభ్యులు శ్రీ ఎం. సత్యనారాయణ
మృతిపట్ల సంతాపము.

శ్రీ ఎం. కోదండరెడ్డి:- అధ్యక్షా, శ్రీ సత్యనారాయణగారు ఒక పాఠశాల ప్రారంభోత్సవానికి వెళ్ళి తిరిగి వచ్చే సమయంలో దారుణంగా హత్య చేయబడ్డారు. వారి హత్య ఇప్పటివరకూ కూడా, ఈ క్షణం వరకూ కూడా, ఈ క్షణం వరకూ కూడా ఒక మిసస్టరీగానే మిగిలిపోయింది. హత్యకు కారకులు ఎవరు, ఏ విధంగా హత్య జరిగిందీ, ఎందుకు జరిగిందీ, బ్యాక్‌గ్రౌండ్ ఏమిటి అన్నది హత్య జరిగిన మరుసటి రోజునుంచి పత్రికలలో చాలా విషయాలను మీడియా ద్వారా ప్రజలు తెలుసుకున్నారు. ఇప్పటికి కూడా నాతోబాటు అన్ని రాజకీయ పార్టీలలో కూడా ఈ హత్యకు కారకులెవరన్నది చాలా సందేహాలకు దారి తీస్తున్నది. ప్రభుత్వానికి ఇది ఒక సవాలు లాంటిది. ఒక గౌరవ శాసనసభ్యుడు ప్రజల దైనందిన కార్యక్రమాలలో పాల్గొనే వచ్చేటప్పుడు ఈ విధంగా చంపిన తరువాత, దారుణంగా హత్యచేసిన తరువాత కూడా ఈరోజుకి కూడా దాని పూర్వాపరాలు ఏమిటి అన్నది బయటపడ లేదు. అందుకని చాలా సందర్భాలలో నిన్నా, మొన్నను దీనిపైన సెమినార్స్ జరుగుతున్న సందర్భంలో లోకసభలో చర్చ కూడా వచ్చింది. హత్యా రాజకీయాలకు తావు ఉండరాదు, రాజకీయాలలో నేరము, నేరస్థులు ఉన్న దానిని ఏరిపారేయాలనే మాట చాలా గట్టిగా ప్రజాస్వామ్యంలో విశ్వాసం ఉన్నవాళ్ళం అంతా అనుకున్నాము. చాలా సందర్భాలలో సామాన్య మానవునికి రక్షణ కల్పించవలసిన అగత్యాన్ని చెప్పుకుంటూ ఉంటాము మన బాధ్యతగా మనం అనుకుంటూ ఉంటాము. కాని ప్రజల చేత ఎన్నుకోబడిన వాళ్ళను హత్యచేసిన తరువాత దీనికి నిజంగా దాని వివరాలు తెలుసుకుని ఎంత పెద్దవారయినా కాని, బాధ్యులెవరయినా కాని వారిని కఠినంగా శిక్షించాలి. ఆలస్యం జరిగితే కథ అడ్డం తిరిగే ప్రమాదం ఉంది. నేరస్థులు తప్పించుకునే అవకాశం ఉంది. అందువల్ల ఎం. సత్యనారాయణగారి విషయానికి వస్తే చాలామంది చెబుతూ ఉంటారు. యువకుడు, ఉత్సాహవంతుడు, కాస్త కటువుగా ఉంటాడు అని నాకు తెలిసినంతవరకూ ఎప్పుడయినా శాసనసభలో లాబీలో కనిపించినప్పుడూ, మరొక సందర్భంలో కాని బాగా వినయ విధేయతలతో పెద్దలంటే గౌరవంతో మాట్లాడేవాడు. బాధ్యత ఉన్న యువకుడు. ఈ విధంగా దారుణంగా హత్య కావించబడడం మీతోబాటు మా అందరికీ బాధకలిగించింది. అందుకని మా పార్టీపరంగా మేము ప్రభుత్వాన్ని కోరడం జరిగింది ఏవయినా హత్యాకారకులను కనుక్కోవడంలో ఆలస్యం జరగకూడదు. ఆలస్యం జరిగితే ప్రమాదం జరుగుతుంది. నేరస్థులు తప్పించుకోవడానికి ఆస్కారం ఉందన్న మాట మా అభిప్రాయంగా చెప్పడం జరిగింది. అందువల్ల నేను మీద్వారా ప్రభుత్వాన్ని ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను. ఒకప్పుడు ప్రజా ప్రతినిధులకు ప్రజలు అండగా నిలిచే రోజు. ఇప్పుడు పరిస్థితులు తారుమారయ్యాయి. ఈ పరిస్థితులకు అనుగుణంగా శాసనసభ్యులు రక్షణ కోరుతున్నారు. గన్‌మెన్ కావాలంటున్నారు. లేకపోతే శాసనసభ్యులెవరూ గన్‌మెన్ కావాలని కోరరు. వేరే రకంగా అనుకునే ఆస్కారం లేదు. పరిస్థితులు ఇదివరకటిలా లేవు. ఒకప్పుడు ప్రజా ప్రతినిధులు ఎక్కడికయినా వెళ్ళి కార్యక్రమాల్లో పాల్గొన్నప్పుడు కార్యకర్తలు, ప్రజలు అండగా ఉండి వారి కష్టసుఖాలలో పాలుపంచుకునే వారు. ఇప్పుడు కూడా ప్రజలు కష్టసుఖాలలో పాలు పంచుకుంటారు.

కాని రాజీయ నాయకులకు రక్షణ చాలా తక్కువ అయిపోయింది. మన రాష్ట్రంలోనే కాదు దేశంలో చాలా సందర్భాలలో దీనిని గురించి చర్చ వచ్చింది. మీరు కూడా చాలా సందర్భాలలో ప్రభుత్వానికి చెప్పడం జరిగింది. గౌరవ శాసనసభ్యులకు అవసరం ఉన్నంతవరకు రక్షణ కల్పించే బాధ్యత మీకు కూడా ఉంది. కాని ఆచరణలో ఇది జరగడం లేదు. ఇది ఏమైనా విధి వైపరీత్యం అనుకుంటాము. ఎర్ర సత్యానికి గన్‌మెన్ ఉండి ఉంటే ఇంత ప్రమాదం జరిగి ఉండేది కాదని చాలామంది అనుకుంటున్నారు. ఏది ఏమయినా ఇది ప్రభుత్వ బాధ్యత. ఇది సవాలు కూడా. ఒక పరీక్ష కూడా. ముఖ్యమంత్రిగారిని మా పార్టీ పక్షాన కోరు తున్నాను. మీరు దీనిని ఏమాత్రం ఆలస్యం చేయవద్దు. ఆలస్యం చేయకుండా ఎంత పెద్ద వారయినా కఠినంగా శిక్షించాలి. వారి కుటుంబం చాలా బాధలలో ఉంది. ఆయన పెళ్లి కూడా చేసుకోలేదు. పెద్ద కుటుంబం. ఆ కుటుంబాన్ని తగు రీతిగా ఆదుకోవలసిన బాధ్యత ప్రభుత్వం పైన మనందరిపైన ఉంది. ఎం. సత్యనారాయణగారు హత్య చేయబడ్డారు. వారు మన మధ్య లేరు. వారి మృతిపట్ల నేను మా పార్టీపక్షాన సంతాపం తెలియ చేస్తున్నాను. వారి కుటుంబానికి ధైర్యము, సాహసము కలిగించాలని భగవంతుని ప్రార్థిస్తూ సెలవు తీసుకుంటున్నాను

శ్రీ పి. ముద్దుకృష్ణమనాయుడు (పుత్తూరు):- అధ్యక్షా, ఎం. సత్యనారాయణ దారుణంగా హత్య కావించబడ్డారు. యుక్త వయసులో ఆయన శాసనసభ్యులు కావడం, కలలాగా శాసనసభ్యుడైన దాదాపు ౮, ౯ నెలలలోనే ఆయన హత్య కావించబడడం చాలా విచారించదగిన విషయం. సత్యనారాయణ ఎన్.టి.ఆర్. అభిమాని. తెలుగు దేశం పార్టీ కార్యకర్తగా ఎన్నో సంవత్సరాలు పనిచేసిన తరువాత జడ్చర్ల శాసనసభ్యునిగా ఆయన అత్యంత మెజారిటీతో ఎన్నిక కావడం ఆయన ప్రజా సేవకు అంకితమైన భావంతో పని చేయడం, మంత్రుల వద్ద ఎంతో వినయంతో కాన్‌స్టిట్యుయన్సీ డెవలప్‌మెంట్‌కు సంబంధించిన పనులను చేయించుకుంటూ ప్రజల అభిమానం పొందుతూ అక్కడ జరిగిన పంచాయతీ ఎన్నికలలో, కోఆపరేటివ్ బ్యాంకు ఎన్నికలలో సర్పంచ్ ఎన్నికలలో అన్నిటిలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థులను గెలిపించుకోవడం ఆయన ప్రజాభిమానానికి నిదర్శనం. ఇంకా మంచి పనులు చేయించాలని ఆయన ఎంతో పట్టుదలగా కృషిచేస్తూ వచ్చారు. కాన్‌స్టిట్యూయన్సీ డెవలప్ మెంట్ కోసం ఎంతో కృషి చేశారు. చిన్న వయసులో మంచి పేరు తెచ్చుకోవడం జరిగింది.
11.30 మ. మండల ఎన్నికల సందర్భంగా ఆయనతో గొడవ జరిగింది. కౌంటింగు రోజు పోలీసులకు ఆయనకు వివాదం జరిగిందని పేపర్లో న్యూస్‌వచ్చిన తరువాత పార్టీ అధ్యక్షుడు శ్రీ ఎన్.టి. రామారావుగారు వారిని సస్పెండు చేయడం జరిగింది. దాని తరువాత ఆయనలో మార్పు వచ్చింది. సస్పెన్షన్‌ను కూడా రివోక్ చేయడం జరిగింది. మీకందరికి తెలుసు – ఆయన స్కూలు ఓపెనింగు కార్యక్రమంలో వుండగా అక్కడ దారుణంగా హత్య చేయడం జరిగింది. ఈ హత్యను రాజకీయ, ప్రజాస్వామ్యవాదులు ఖండించాలి. ఎవరు అయితే హత్యచేశారో వారిని కఠినంగా శిక్షించాల్సిన అవసరం వుంది ప్రభుత్వం వారిని అరెస్టు చేసి కఠినంగా చర్య తీసుకోవాల్సిందిగా కూడా ప్రభుత్వానికి

విజ్ఞప్తి చేస్తున్నాను. ఎర్ర సత్యంగారి హత్య విషయం తెలుసుకోగానే అప్పటి ముఖ్య మంత్రి శ్రీ ఎన్.టి. రామారావుగారు హుటాహుటిన జడ్చర్ల, మహబూబ్‌నగర్‌కు పోవడం జరిగింది. వారి కుటుంబాన్ని పరామర్శించి రావడం జరిగింది. ఆయన ఎన్.టి. రామా రావుగారి అభిమానిగా, కార్యకర్తగా ఉండి, శాసనసభ్యుడిగా ఎదిగి ప్రజాహిత కార్యక్రమాలు చేపడుతున్న సమయంలో ఆయన ఎదుగుదలను ఓర్వలేని వ్యక్తులు అతన్ని హత్య చేయడం జరిగింది. ఆ హత్యను ఖండిస్తూ, వారి కుటుంబానికి మా ప్రగాఢ సానుభూతిని, సంతాపాన్ని వ్యక్తం చేస్తున్నాను.

Dr. G. Vijayarama Rao (Gajwel):- Mr. Speaker, Sir, Erra Sathyam was not only elected to this august House at an early age, he was also fighting for the poorer sections of the society ever since his school days in the Mahaboobnagar District. He was fighting particularly against the feudal sections, the landlords and going to the rescue of the poor people every time. In that process he got several dreadful enemies in his life. In the corridors or in the lobbys of the Assembly, he was very friendly and was appearing with a smile. He was receiving everybody in a good manner. In this House, nobody knew that he will be killed. After his death, there is a lenient view in pursuing the case. I hope the Government will pursue the case vigorously and see that the culprits are brought to book and punished. I support the motion moved by the Hon. Chief Minister and extend deep sorrow to the family members of Sri Erra Sathyam.

శ్రీ డి. నాగెందర్ (ఆసిఫ్‌నగర్):- అధ్యక్షా, మిత్రుడు ఎర్ర సత్యంగారు 10వ శాసనసభకు ఎన్నికైన తరువాత గతంలో అతని మీద ఎన్నో ఆరోపణలు వచ్చాయి. అతను ప్రజల సేవచేసి, ప్రజల ద్వారా ఇక్కడ వున్న నాయకుల ద్వారా మంచి పేరు తెచ్చుకునే తపనతో ఉండేవారు. నాతో ఎన్నో ఏళ్ళుగా స్నేహితుడుగా, మిత్రుడుగా వుండడం జరిగింది. రాష్ట్రంలో కొన్ని సందర్భాలలో, సారా వ్యవహారాలకు సంబంధించి వారి మీద కొన్ని ఆరోపణలు వచ్చినప్పుడు రాష్ట్ర ప్రభుత్వం అతనికి వున్న గన్‌మెన్‌ను విత్‌డ్రాచేయడం జరిగింది. శాసనసభ్యుడుగా ఎన్నుకోబడ్డప్పటినుంచి కూడా అతనిమీద ఎంతోమంది కక్షకట్టి ఏవిధంగానైనా హతమార్చాలని ఎన్నో ప్రయత్నాలు చేసిన సంగతి ఎంతోమంది శాసన సభ్యులు తెలుసు. అతనిని హత్య చేయాలని ప్రయత్నిస్తున్న సందర్భంలో అతనికి వున్న గన్‌మెన్‌ను విత్‌డ్రా చేయడం జరిగింది. వారికి కావలసిన రక్షణ కల్పించలేకపోయింది. ఈ బాధ్యత యీ రాష్ట్ర ప్రభుత్వానికే వున్నది. ఇప్పుడు ముఖ్యమంత్రిగారు చెప్పడం జరిగింది. ఎవరు అయితే యీ హత్యకు బాధ్యులుగా వున్నారో వారి మీద తప్పకుండా చర్య తీసు కుంటామన్నారు. హత్యచేసిన వారిని అరెస్టు చేయడం జరిగింది. వారి వెనుక కూడా ఎన్నో

హస్తాలున్నాయని పేపర్లద్వారా తెలిసింది. ఈ హత్య వెనుక వున్న వారు ఎవరు? ఎంత పెద్దవారు అయినా వారిమీద చర్య తీసుకోవాలని కోరుచున్నారు. అందులో కొంతమంది పోలీసు అధికారుల హస్తం కూడా వుందని తెలిసింది. చంపిన వ్యక్తి హెడ్ కానిస్టేబుల్గా వున్నాడని అతను లీవులో వున్నాడని తెలిసింది. లీవులో వున్నాకూడా అతని దగ్గర వున్న సర్వీసు రివాల్వర్‌తో చంపడం జరిగింది. తమద్వారా ముఖ్యమంత్రిగారిని కోరుచున్నాను. ముఖ్యమంత్రిగారిని దానిని సి.బి.సి.ఐ.డి. ద్వారా ఎంక్వయిరీ చేయించి తగిన చర్య తీసుకోవాలని, ఇక్కడ వున్న పోలీసు అధికారులు సరైన న్యాయ విచారణ జరపరని మహబూబ్ నగర్ జిల్లాలో వున్న ప్రజల్లో వుంది. అతను శాసనసభ్యుడుగా ఎన్నికోబడిన తరువాత ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొని వారానికి ఆరు రోజులు నియోజకవర్గంలో వుండి, పనిచేస్తూ, ఒక్క రోజు మాత్రమే ఇక్కడికి రావడం జరిగేది. ప్రతివారం మాతో కలువకుండా పోయేవాడు కాదు. ముఖ్యమంత్రిగారిని యీ సందర్భంగా కోరుచున్నాను. ఇక్కడ ఎంతోమంది శాసనసభ్యులు కూడా వున్నారు. వారి మీద కూడా ఈ రకంగా జరుగవచ్చు. గతంలో వరదరాజులురెడ్డిగారికి, సి.కె. బాబుకు రక్షణ కావాలని ఎంతోమంది చెప్పడం జరిగింది. శాసనసభ్యులకు రక్షణ కల్పించవలసిన గురుతర బాధ్యత ప్రభుత్వం మీద వున్నది. కాబట్టి మీద్వారా నేను ప్రభుత్వాన్ని కోరేది ఏమిటంటే, సి.బి.సి.ఐ.డి. ఎంక్వయిరీ చేయించి ఎవరు అయితే హత్యచేసిన వారు వున్నారో వారిమీద కఠినమైన చర్య తీసుకోవాలని కోరుచున్నాను. వారి కుటుంబానికి ప్రగాఢ సంతాపాన్ని, సానుభూతిని వ్యక్తం చేస్తూ, ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని బలపరుస్తూ సెలవు తీసుకుంటున్నాను

డాక్టర్ ఎన్. జనార్ధన్‌రెడ్డి (నాగర్ కర్నూల్):- అధ్యక్షా, ఎర్ర సత్యం మా ప్రక్కన వున్న నియోజకవర్గం యొక్క శాసనసభ్యుడు. వారి హత్య నాకు దిగ్భ్రాంతిని కలిగించింది. ఎందుకంటె, ఆ రోజు జిల్లా శాసనసభ్యులందరూ కూడా 10వ తారీఖున జరిగిన ఎన్నికల్లో డి సి.సి.బి., ఎం.సి.సి.ఎస్.లలో ఘనవిజయం సాధించిన తరువాత ఏడు గంటలకు ముఖ్యమంత్రిగారిని, వెంకటేశ్వరరావుగారిని అదే విధంగా చంద్రబాబు నాయుడుగారిని మరియు కోఆపరేటివ్ మినిస్టరుగారిని కలువడానికి వెళ్లాము. ఆరోజు చంద్రబాబునాయుడుగారు లేరు. కోఆపరేటివ్ మినిస్టరుగారి ఇంటికి వెళ్లడం జరిగింది. దాదాపు అక్కడ ఒకటిన్నర గంటలు వున్నారు. జడ్చర్లకు ఫోన్‌కూడా చేశారు. ఆ మీటింగును క్యాన్సిల్‌చేయని కూడా చెప్పాను. మినిస్టరుగారు వచ్చిన తరువాత మేము అంతాకలిసి ఒక గంటన్నర తరువాత – మేము అంతా ఒకే బార్డరుకు చెందినవారము కనుక వెళ్లిపోదామంటే – 5 నిముషాలు; కొద్దిగ పని వున్నది ఇప్పుడే వస్తాను అని పోయారు. అయిదు నిముషాలే కాదు – మళ్లీ కనిపించకుండానే పోయారు. ముఖ్యముగా మా జిల్లాలోపల బీద వారిని ఆయన ఎంతో ప్రేమించేవారు. తన దగ్గరికి ఎంతమంది వచ్చినా ఎంతో ఆప్యాయతతో పలకరించేవారు. ఎన్నో విధాలుగా సహాయం చేసేవారు. జిల్లా ప్రజలందరూ, ఆ పార్టీ, యీ పార్టీ అని కాకుండా అవసరం వుంటే సత్యమన్న ఆదుకుంటారనే భావన ప్రజల్లో ముఖ్యంగా యువకులలో కలిగింది. వారి హత్యవల్ల ఈనాడు ఆ జిల్లా యువకులు ఎంతో

బాధపడుతున్నారనే విషయం తెలియజేస్తున్నాను. వారు డి.సి.సి.బి. ఎలక్షన్స్ సందర్భంగా
11.40 ఉ. కూడా, తెలుగుదేశం పార్టీ అభ్యర్థులను గెలిపించడంకోసం ఎంతో పట్టుదలతో కృషి చేశారు ఆ సందర్భంగా విజయం సాధించడంతో ఆయన పేరు పేపర్లలోకూడా వచ్చింది. ఈ కేసు యింకా ఒక నిర్ధారణకు రాలేదు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రిగారితో, ప్రభుత్వంతో ఒక విషయం మనవిచేస్తున్నాను. ఇందుకు బాధ్యులు ఎవరయినప్పటికీ వారిని అరెస్టుచేసి కఠినంగా శిక్షించవలసిందిగా కోరుతున్నాను ఒక శాసనసభ్యుని విషయంలో ఈ విధంగా జరిగినందుకు మాకు చాలా బాధగా వుంది. ఆయన వెంట ఆ రోజు గన్‌మెన్ వుండి వుంటే, ఈనాడు సభలో వారు కూడా మనతో వుండేవారు. గన్‌మెన్ లేకపోవడంవల్లనే ఆయన హత్యకావించబడడం, ఆ కుటుంబానికి ఎనలేని బాధకలగడం జరిగింది. నేరస్థులను వెంటనే పట్టుకొని కఠినంగా శిక్షించవలసిందిగా కోరుతున్నాను. ఆయన ప్రజల మనిషిగా గుర్తించబడాలని, ప్రజలతో కలిసిమెలిసి వుండాలని అనుకోవడమే కాకుండా ఆచరణలో కూడా అదే విధంగా వున్న వ్యక్తి ఆయనకు స్వంత అంగరక్షకులు వున్నప్పటికీ, ప్రజలతో కలవాలనే తపనతో అంగరక్షకులను దూరం పెట్టేవారు. అదే ఆయన ప్రాణాలను బలీ తీసుకుంది. వారి కుటుంబానికి నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, వారి ఆత్మశాంతికి దేవున్ని ప్రార్థిస్తున్నాను.

శ్రీ పి. రాములు (అచ్చంపేట) :– అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన సంతాపతీర్మానాన్ని బలపరుస్తున్నాను. మా జిల్లాలోని జడ్చర్ల నియోజకవర్గం శాసన సభ్యుడు, సోదరుడు ఎం. సత్యనారాయణగారిని మా జిల్లాలో ఎర్ర సత్యం అనే పేరుతో చాలామంది పిలుస్తారు. దుండగుల యొక్క తుపాకి గుండ్లకు బలియ్యే వారు అకాల మరణానికి గురి కావడం శోచనీయం. వారి అకాల మరణంపట్ల జిల్లా ప్రజలు ఎంతో బాధతో వున్న విషయం తమకు తెలియనిది కాదు. జిల్లాలోని అనేకమంది యువకులకు, బడుగు, బలహీనవర్గాల ప్రజలకు వారు ఆశాజ్యోతిగా వున్న విషయం జిల్లా ప్రజలందరికీ తెలుసు. వారి మరణం జిల్లాలోని బడుగువర్గాల ప్రజలకు తీరని లోటుగా నేను భావిస్తున్నాను. శాసనసభ్యుడుగా సత్యనారాయణగారు ప్రజల యొక్క మన్ననలను, అభిమానాన్ని పొందడమే కాకుండా భవిష్యత్తులో ఒక మంచి నాయకుడుగా పేరు పొందుతున్న తరుణంలోనే హంతకులయొక్క తుపాకి గుండ్లకు ఆయన బలి అయినారు. ఈ సందర్భంగా వారియొక్క కుటుంబ సభ్యులకు, బంధువులకు, సహచరులకు, స్నేహితులకు నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను. భగవంతుడు వారి ఆత్మకు శాంతిని చేకూర్చాలని ఈ సందర్భంగా మనవిచేస్తూ, ఈ అవకాశం యిచ్చిన తమకు ధన్యవాదాలను తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎన్. వెంకటయ్య (కోడంగల్) :– అధ్యక్షా, ఎర్ర సత్యం మా జిల్లాలో అందరి కంటే చిన్న వయసులో శాసనసభ్యుడు కావడమే కాకుండా, అచిరకాలంలోనే జిల్లాలోని చాలా మంది మన్ననలను పొందిన వ్యక్తిగా చెబుతున్నాను. హత్య జరిగిన మరుసటి రోజు,

శవాన్ని ఇంటికి తరలించిన తరువాత, అంతిమ దర్శనం చేసుకుందామని మేము వెడితే ఆ ప్రజా సందోహంలో మాకు దారి కూడా దొరకని పరిస్థితి అక్కడ ఎదురైంది. ఆయన తన కార్యక్రమాల ద్వారా ఎంతోమంది హృదయాలను చూరగొని, తనపట్ల అభిమానంగా మార్చు కొన్నారు. ప్రజా ప్రతినిధులు అన్న తరువాత, ఆయన దగ్గరకు రకరకాల వ్యక్తులు రకరకాల కోరికలతో వచ్చి, కోర్కెలను నెరవేర్చుకోడానికి ప్రయత్నించి వుండవచ్చు. కొన్ని కోర్కెలు సమంజసంగా కొన్ని కోర్కెలు అసమంజసంగా వుండి వుండవచ్చు. ఆ విధంగా అడగడం సమంజసమా కాదా అనే విచక్షణ వారికి వుండకపోవచ్చు. అయినప్పటికీ ప్రజా ప్రతినిధి అయిన వ్యక్తి ఎంతో విచక్షణతో పనిచేయవలసి రావడం వల్ల అందరినీ సంతృప్తి పరచలేకపోవచ్చు. అందువల్ల కొందరు వ్యక్తులు అనుకూలురుగా, కొందరు వ్యక్తులు ప్రతికూలురుగా వుండే పరిస్థితి ఏర్పడుతుంది.' ఈనాడు ప్రభుత్వపరంగా, ఒక శాసన సభ్యుడుగా హత్యకు గురి కావలసిన పరిస్థితులు ఎదురయినప్పటికీ, వాటిని ప్రభుత్వం ద్వారా ఎదుర్కోవడానికి గానీ, ప్రభుత్వం ద్వారా ఆయనకు రక్షణకల్పించే విధంగా ప్రభుత్వం ఏమీ చేయలేకపోయిన పరిస్థితులు మనకు కొట్టవచ్చినట్లు కనబడుతున్నాయి. ఈనాడు ప్రభుత్వంలో ఎన్నో వెపన్స్ సీజ్ చేయడం జరుగుతోంది అటువంటి వెపన్స్ విషయంలో వాటికి రేట్ ఫిక్స్‌చేసి, శాసనసభ్యులు ఆత్మరక్షణ నిమిత్తం వెపన్స్ కావాలని కోరినప్పుడు, వారికి వెపన్స్‌ను ఫిక్స్డ్ రేట్‌కు యిస్తే బాగుంటుందని ఈ సందర్భంగా సూచిస్తున్నాను ప్రస్తుతం శాసనసభ్యులు కోరితే లైసెన్సు యిస్తున్నారే తప్ప వెపన్స్ యివ్వడం లేదు ప్రభుత్వం సీజ్‌చేసిన వెపన్స్ ప్రభుత్వం దగ్గర కోకొల్లలుగా పడివున్న విషయం తమకు తెలియనిది కాదు వాటికి రేట్ ఫిక్స్ చేసి, శాసనసభ్యుల రక్షణకు శాసన సభ్యులు కోరిన పక్షంలో వారికి యివ్వడం సమంజసమని మనవిచేస్తున్నాను. ఈ విధంగా బలహీనవర్గాలకు, బడుగువర్గాల ప్రజలకు ఉపయోగపడుతున్న మా జిల్లా శాసనసభ్యుడు ఎర్ర సత్యం, తుపాకీ గుండ్లకు బలికావడం శోచనీయంగా నేను భావిస్తూ వారి కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలియజేస్తున్నాను. ప్రభుత్వపరంగా ఆయన కుటుంబ సభ్యులకు కావలసిన సౌకర్యాలు కలుగజేసే విధంగా ప్రభుత్వం నిర్ణయం చేయాలని నా మాటగా కోరుతున్నాను. ఆయన కుటుంబాన్ని భగవంతుడు చల్లని చూపుతో ఆదుకోవాలని కోరుతూ, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తూ, ఈ అవకాశం యిచ్చిన తమకు ధన్యవాదాలను తెలియజేసుకుంటూ, ఇంతటితో ముగిస్తున్నాను.

శ్రీ సి. బాగన్న (జహీరాబాద్):— అధ్యక్షా, గౌరవనీయులు, సోదర శాసనసభ్యుడు శ్రీ సత్యనారాయణగారి మృతిపట్ల గౌరవ ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన సంతాప తీర్మానాన్ని బలపరుస్తున్నాను. ఈయన హత్య వెనుక కుట్ర వున్నదనేది అర్థం అవుతోంది.

48 సంవత్సరాల క్రితం గాంధీగారు స్వరాజ్యం రావాలని, సమానత్వం రావాలని, అందరూ సుఖపడాలని ఎన్నో కలలు కన్నారు. ఈనాడు బడుగువర్గాలకొరకు, బలహీన వర్గాలకొరకు, వెనుకబడిన వర్గాల వారికొరకు, అందరికీ సమానత్వం కావాలనే ఉద్దేశ్యంతో, మన మాజీ ముఖ్యమంత్రి, గౌరవనీయులు ఎన్.టి. రామారావుగారు ఎంతో

ప్రేమతో, బడుగువర్గాల వారికి ఆనాడు అవకాశం కల్పించినందుకు ధన్యవాదాలు. శ్రీ ఎర్ర సత్యం ఎంతో చిన్న వయసులోనే శాసనసభ్యునిగా ఎన్నుకోబడ్డారు. ఎంతో ధైర్యం, ప్రతిభాసంపత్తులు కలిగిన యువకుడిని ఎంతో మెజారిటీతో ప్రజలు గెలిపించారు. స్వాతంత్ర్యం లభించి 48 సంవత్సరాలు గడిచినా, భారతదేశంనుండి ఆంగ్లేయులు వెళ్లారే తప్ప, వారి పాలసీలు పోలేదు. ఆ పాలసీలు మిగిలే ఉన్నాయి. ఆనాటి బడుగు వర్గాలకు చెందిన వ్యక్తి ముందడుగు వేస్తే, ఓర్వజాలక కుట్రచేసి సంహారాల విషయం ఈ సందర్భంగా చెప్పకతప్పదు. ఈయన హత్యకొరకు చాలా రోజులుగా ప్రయత్నాలు జరుగుతూ వస్తున్నాయి. కానీ ఆయనను వెన్నంటి గన్‌మెన్ వుండడం వల్ల వారికి ఆ అవకాశం కలుగలేదు. గన్‌మెన్‌ను విత్‌డ్రా చేయడంలో కొంత రహస్యం వుంది. స్వార్థపరులు, దగాకోరులైన వ్యక్తులు ఆయనను బలిగొన్నారు. హత్యచేసిన వ్యక్తులను వెను వెంటనే శిక్షించాలని ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను. ఎంతో చిన్న వయసులో ఎర్ర సత్యంగారు మృతిచెందారు. ఆయన కుటుంబ సభ్యులకు నా తరఫున, శాసనసభ తరఫున నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ ఈ అవకాశం ఇచ్చిన తమకు ధన్యవాదాలు తెలియజేస్తూ, సెలవు తీసుకుంటున్నాను.

11.50 ఉ. శ్రీ కె. మధుసూదన్‌రావ్ (కొల్లాపూర్):- గౌరవ ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన సంతాప తీర్మానాన్ని బలపరుస్తూ, సోదరుడు ఎర్ర సత్యం మృతిపట్ల సానుభూతి తెలియచేస్తున్నాను.

ఎర్ర సత్యం నాకు చాలా ఏండ్లనుండి పరిచయస్తుడు. అచ్చంపేట నియోజకవర్గంలో జన్మించి, మహబూబ్‌నగర్‌లో పెరిగి, జడ్చర్ల నియోజకవర్గంనుంచి శాసనసభ్యుడిగా ఎన్నుకోబడ్డాడు. అంతేకాకుండా మహబూబ్‌నగర్‌జిల్లా తెలుగుదేశం పార్టీకి ఉపాధ్యక్షుడుగా కూడ ఉన్నాడు. మా జిల్లాలో అత్యధిక మెజార్టీ అయిన 36 వేల ఓట్లతో శాసనసభ్యుడిగా గెలిచాడు. ఏ శాసనసభ్యుడికైనా వారి వారి నియోజకవర్గాల్లోనే బలం ఉంటుంది కాని సోదరుడు ఎర్ర సత్యానికి జిల్లాలోని 13 నియోజకవర్గాల్లోనూ అతనికి అనుచరులు, అతనిని నమ్ముకొన్న వాళ్లు ఎంతోమంది వున్నారు. హత్య కావించబడిన రోజు ఉదయం మహబూబ్‌నగర్ జిల్లా ఎం.ఎల్.ఏ. లందరం మా ఇంట్లో కలుసుకొని, మా ఇంటినుండి మాజీ ముఖ్యమంత్రి ఎన్.టి. రామారావుగారి ఇంటికి వెళ్లి వారిని కలిసి, అక్కడనుండి దగ్గుబాటి వెంకటేశ్వరరావు ఇంటికి వెళ్లాం. ఆరోజు ఎర్ర సత్యం జాండిస్‌తో బాధపడుతున్నప్పటికీ, మాతో బాటు తిరిగాడు. డాక్టర్‌గారి ఇంటినుండి మంత్రి దేవేందర్‌గౌడ్ ఇంటికి వెళ్లి ఆ రోజు మధ్యాహ్నం ఒకటిన్నర వరకు కలిసి ఉన్నాం. ఇక్కడనుండి జడ్చర్లకు ఫోన్‌చేసి, స్కూల్ ఫంక్షన్‌కు నేను రాలేను కాబట్టి క్యాన్సిల్ చేయండని చెప్పడం కూడ జరిగింది. ఒక యువ శాసనసభ్యుడిగా జిల్లాలో ఉన్న బడుగు, బలహీనవర్గాల వారందరికీ మద్దతుగా ఉండి, ఏ అర్ధరాత్రి పిలిచినా ప్రజల అవసరాలను తీర్చిన వ్యక్తి ఆయన. మేమెవరం ఊహించని విధంగా, ఆయన జడ్చర్లకు వెళ్లి స్కూల్ ఫంక్షన్‌కు అటెండ్ అయి, హత్య కావింపబడ్డాడు.

వారి కుటుంబానికి నా ప్రగాఢ సానుభూతి తెలియపరుస్తూ, వారి కుటుంబ సభ్యులకు శాంతికలగాలని భగవంతుని ప్రార్థిస్తున్నాను.

మిస్టర్ స్పీకర్.- 10వ శాసనసభ్యుడైన శ్రీ ఎమ్ సత్యనారాయణ మరణం పట్ల ఈ సభ వారు తమ ప్రగాడ సానుభూతి తెలియపరుస్తూ, శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తమ సానుభూతి తెలియచేస్తున్నారు.

శ్రీ ఎమ్ సత్యనారాయణ 1994వ సంవత్సరంలో జరిగిన సాధారణ ఎన్నికల్లో మొదటిసారిగా మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్ల నియోజకవర్గం శాసనసభ్యుడిగా ఎన్నికయ్యారు. వీరు 1995, ఆగస్టు 12వ తేదీన స్కూల్ భవన ప్రారంభోత్సవంలో పాల్గొన్న అనంతరం, ఒక వ్యక్తి అత్యంత సమీపంలో నిల్చొని, ఆయన్ని రివాల్వర్‌తో కాల్పులు జరిపిన మీదట, ఈ దుర్ఘటనలో గాయపడ్డ శ్రీ సత్యనారాయణను మహబూబ్‌నగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, మార్గంలోనే ఆయన మరణించారు ఈయన వయస్సు 34 సంవత్సరాలు. వీరి ఆత్మకు శాంతి చేకూర్చాలని కోరుతూ రెండు నిమిషాలపాటు మౌనం పాటిద్దాం.

(గౌరవ శాసనసభ్యులు నిలబడి మౌనం పాటించారు)

Mr. Speaker:- The House is adjourned to meet again at 8.30 a.m. on 13.9.1995.

(Then the House adjourned at 11.52 a.m. to meet again at 8.30 a.m. tomorrow i.e. on 13.9.1995)